కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 16, డిసెంబర్ 2025 16 పేజీలు





2వ పేజీలో...

# ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు... అభివృద్ధి ఎలా చేస్తుంది

**- మల్కాజ్ గిరి ఎంపి ఈటల**

వీణవంక, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెబుతూ... ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా కాలం ఎల్లదీస్తున్న ప్రభుత్వం అభివృధి



# మూడో విడత ఎన్నికలకు.. సిద్ధం

**ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లోని 80 జీపీలు, 551 వార్డుల్లో ఎన్నికలుమొత్తం ఓటర్లు మంది 1,27,920**

**551 పోలింగ్ కేంద్రాలు**

ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 87, వార్డు స్థానాలు 762ఉండగా, సర్పంచ్ స్థానాలు 7, వార్డు స్థానాలు 211 ఏకగ్రీవమయ్యాయి. ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు 379, వార్డు స్థానాలకు 1,526 అభ్యర్థులు మంది పోటీలో ఉన్నారు.

**ప్రణాళిక సిద్ధం**

ఎన్నికలకు మూడు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్

2 లో..

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో విడత నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఈ నెల 17 వ తేదీన బుధవారం ఆయా గ్రామ పంచా యతీలు, వార్డుల్లో ఎన్నికలు నిర్వహించేం దుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.

**మొత్తం ఓటర్లు...**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో మూడో విడత ఎన్నికలు నిర్వహించను న్నారు. గంభీరావుపేట మండలంలో 17,811మంది పురుషులు, 18,996 మహిళలు మొత్తం 36,807, ముస్తాబాద్ మండలంలో 18,658 మంది పురుషులు, మహిళలు 19,842 మొత్తం 38,500 ఓటర్లు ఉన్నారు. వీర్నపల్లి మండలంలో 5,769 మంది పురుషులు, 5,958 మంది మహిళలు మొత్తం 11,727 మంది, ఎల్లారెడ్డిపేట మండలంలో 19,690మంది పురుషులు, 21,196 మహిళలు మొత్తం 40,886 మంది ఓటర్లు ఉన్నారు.



2 లో..

# కాంగ్రెస్ బెదిరింపులకు.. భయపడొద్దు

**న్యాయపరంగా అండగా ఉంటాం**
**రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత**
**సిరిసిల్లలో నూతన సర్పంచులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త
రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని (లీగల్ సెల్) ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

**ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు**

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్



2 లో..

### హుజురాబాద్‌లో.. నేతలపై ఓటర్లకు సడలిన సంకల్పం..

# అభ్యర్థుల నడవడికపైనే.. ఓటర్ల గురి

**ఉప ఎన్నికలో ప్రజలు నేతలను నమ్ముకుంటే.. ఓటర్లను లక్షలకు, కోట్లకు అమ్ముకున్నారు.. ప్రజల ఆవేదన**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
ప్రజాస్వామ్యంలో ఓటు విలువ వజ్రాయుదానికన్న అనంత కోటి శక్తివంతమైనదని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల ఓటర్లు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఒకసారి ఈ నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన వారైన ఆ నాయకుడిని విశ్వసిస్తే.. ఏళ్లు గడిచిన ఆ నేతకు అండదండగా నిలుస్తారు. కరీంనగర్ జిల్లాలోనే ఉద్యమాల పురటిగడ్డ అయిన హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఆచితూచి నమ్ముకున్న నాయకుని కోసం ముందుకు సాగుతారు. ఏ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు గడప ముందుకు వచ్చిన స్వాగతిస్తారు. సంతోషపరుస్తారు.. ఎవ్వరిని మనస్సు నొప్పించరు. రహస్యమైన ఓటును మాత్రం ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి ఓటును వినియోగించుకుని ద్రోహం చేసిన నాయకులకు కర్రు కాల్చి వాతపెట్టడం హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్లకు ఉన్న ప్రత్యేకమైన ప్రజాతీర్పు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికలు మూడు దశల్లో

# గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల సామగ్రి, అధికారులు, సిబ్బందిని తరలించేదుకు ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం జోన్స్ 7, రూట్స్ 10, గంభీరావుపేట మండలంలో జోన్స్ 5, రూట్స్ 10, ముస్తాబాద్ మండలంలో జోన్స్ 4, రూట్స్ 8, వీర్నపల్లి మండలంలో జోన్స్ 2, రూట్స్ 5 ప్రణాళిక సిద్ధం చేశారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం పోలింగ్ కేంద్రాలు 551 సిద్ధం చేశారు.

**ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి ... ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన 18 ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, భారతీయ పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ళిబి।) జారీ చేసిన స్మార్ట్ కార్డు, శాసనసభ, శాసనమండలి జారీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, లోక్ సభ, రాజ్యసభ జారీ చేసిన ఎంపీ గుర్తింపు కార్డు, ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు జారీ చేసిన ఫొటోలతో కూడిన ఉపాధి హామీ జాబ్ కార్డు, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, రేషన్ కార్డు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ధ్రువపత్రాలు, పెన్షన్ పత్రాలు, ఆయుధాల లైసెన్స్, దివ్యాంగ ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్లను వినియోగించవచ్చు.



# కాంగ్రెస్ బెదిరింపులకు భయపడొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత**

కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెసును కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని..అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.

**పదవి ముఖ్యం కాదు..**

పనే ముఖ్యంసర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని ఖిపూర్ఖి గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు.

**గెలిచిన సర్పంచులకు త్వరలో శిక్షణా తరగతులు**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధిలో తెలంగాణ రికార్డు**

దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు. ప్రతి గ్రామంలో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేశామని ప్రతి గ్రామానికి పరిశుద్ధ నిర్వహణ నుంచి మొదలుకొని పచ్చదనం వరకు తాగునీటి సరఫరా వరకు అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థకు కేంద్రం నుంచి అనేక అంశాల్లో ఉత్తమ గ్రామపంచాయతీలు ఉత్తమ జిల్లా పరిషత్తులు అవార్డులను దక్కించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావు, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ సుంకే రవి శంకర్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, తంగళ్లపెల్లి అధ్యక్షులు గజాబీంకర్ రాజన్న, కోడి అంతయ్యా, లోకు బాపిరెడ్డి, సిద్ధం వేణు, ఏనుగు మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు... అభివృద్ధి ఎలా చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి..)

ఎలా చేస్తుందని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. సర్పంచుల ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వీణవంక మండలంలోని బిజెపి బలపరిచిన గ్రామాల అభ్యర్థులైన పోతిరెడ్డి పల్లిలో పానుగంటి దిలీప్, బేతిగల్ లో చొప్పరి సారయ్య భార్య కు, కొండపాకలో ఈదునూరి కుమార్, హిమ్మత్ నగర్ లో వెంకన్న, నర్సింహుల పల్లి లో వెంకట స్వామి, బ్రాహ్మణ పల్లి లో ముడికే కుమార్ కు మద్దతుగా ఈటల ప్రచారం నిర్వహించగా గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలంలో ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందన్నారు. బేతిగల్ లో, నర్సింహులపల్లి లో సారయ్య, వెంకట స్వామి లు నాతో తెలంగాణ ఉద్యమములో పాల్గొన్న బిడ్డలు ఏనాడు కూడా కదలకుండా నా వెంటే నడిచిన వారని, 25 ఏళ్లు నా గెలుపులో భాగస్వామయమైన వీరిని గెలిపించడానికి వచ్చానని అన్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, గ్రామ అభివృద్ధి పనులు ఏమున్నా బరిలో అభ్యర్థులకు తోడుగా ఉండి మీకు చేయిస్తానని మాట ఇవ్వడానికి వచ్చానని తెలిపారు. బరిలో ఉన్న అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మాడ గౌతం రెడ్డి, నేతలు తిప్పని సమ్మయ్య, ఉడుత మహేందర్, మొండయ్య, ఐలవేని శ్రీనివాస్, సంపత్ రావు తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో.. నేతలపై ఓటర్లకు సడలిన సంకల్పం.. అభ్యర్థుల నడవడికపైనే.. ఓటర్ల గురి

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతుండగా, ఒకటి రెండు దశలు పూర్తయిపోయాయి. మొదటి దశలో నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలకు శాక్ తగిలేవిధంగా విలక్షణమైన తీర్పు ఇచ్చాయి. అక్కడ వచ్చిన ఫలితాలు ఏ పార్టీకి ఆ పార్టీ వారు వారికి అనువుగా మార్చుకుంటూ రాజకీయంగా ఉనికిని కాపాడుకుంటున్నారు. ఆ దశలోనే 17న తేది బుధవారం మూడోవ దశ పంచాయితీ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రధానమైన హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట నాలుగు మండలాల పరిధిలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఎవరికి వారు వారిదైన రాజకీయ శైలిలో గత 20 రోజులుగా నియోజకవర్గంలోని 108 గ్రామాల పరిధిలో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన వారి వారి అభ్యర్థులను గ్రామాలలో బలపరుస్తూ సుడిగాలిలా పర్యటిస్తూ ప్రచారం హోరాహోరిగా సోమవారం 5గంటల వరకు విస్తృతంగా నిర్వహించారు. ఎక్కడ చూసిన రిజర్వేషన్ల వల్ల కొంత అటు ఇటుగా స్థానాలు మార్పిడి జరిగిన మండలాల పరిధిలో గత 20 సంవత్సరాలుగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి నియోజకవర్గ, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు పలానా అభ్యర్థికి మద్దతు ఇవ్వండి, గెలిపించండి అంటూ మొర పెట్టుకుంటున్న.. నియోజకవర్గంలోని లక్షల మంది ఓటర్లు ససేమిరా అంటున్నారు. దీనికి ప్రధాన కారణం 2021 ముందు ఈ నియోజకవర్గంలో రాష్ట్ర రాజకీయాలకే దర్పణంగా నిలిచిన రోజులవి.. ఆ తదనంతరం బిఆర్ఎస్ పార్టీలో అంటుకున్న కుంపటి పొగచూరుతు ఈటల రాజేందర్‌ను ఆ పార్టీ నుండి బయటకు పంపడం.. ఆయన రాజకీయ మనుగడ కోసం భారతీయ జనతా పార్టీలో చేరడం ఏకకాలంలో జరిగిపోయింది. ఆ తరుణంలో ఈటల రాజేందర్ కోసం ఆయన వెంట ఉన్న ఐదు మండలాల గ్రామస్థాయి నేతలు మొదలుకుని, వార్డు సభ్యులు సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఆ పైస్థాయి నేతలు ఈటల వెంటనే ఉండి, ఒక్కసారిగా వందలాది మంది నాయకులు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ఆరు మాసాల పాటు వలసలు కొనసీమలో వర్షకాలం కొత్త నీటికి పులస చేపలు ఎదురిదినట్టుగా ఈదుతూ, ఇక్కడ గ్రామస్థాయిలో వారిని ఏడు సంవత్సరాల క్రితం నియోజకవర్గంలోని ఓటర్ దేవుళ్లు వారు నమ్ముకున్న రాజకీయ పార్టీల నాయకులను గ్రామపంచాయితీ వార్డు సభ్యులను మొదలుకుని జెడ్పిటిసి వరకు అనేక పదవులలో ఉన్న వారిని ఓట్లేసి గెలిపించుకున్న విషయాన్ని నేతలు గతాన్ని విస్మరించి, ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సమాచారం ఇవ్వకుండానే రెండు లక్షలు మొదలుకుని రెండు కోట్ల రూపాయల వరకు దండుకుని, పార్టీల కండువాల కప్పుకున్న నాయకులను ఈ నియోజకవర్గ ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా కళ్లల్లో వత్తులు వేసుకుని, ఓట్లకోసం వచ్చేవారిని గుండెల్లో వారి రూపాన్ని ముద్రించుకుని ఎదురుచూస్తున్నారు. ఇక మరోసారి వారి మాయమాటలకు.. వారి కప్పగంతుల రాజకీయాలకు మోసపోకుండా ఏ స్థాయి నాయకులు వచ్చిన ఆయా పార్టీల నాయకుల మాటలను నమ్మకుండ గ్రామాలలో రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామంలో అన్ని వర్గాల ప్రజల్లో ఉండే మహిళలను, పురుషులను గ్రామస్తులు సమలోచనలు చేసి ఆ వ్యక్తుల నీతి, నీజాయితీ, సత్ప్రవర్తణ.. ఆపద వచ్చిన ప్రజలను ఆదుకోవడానికి వారిలో ఉండే స్పందన. వారి గుణగనాలను అన్ని కోణాలలో అంచనాలు వేసి, హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్లు ఇప్పటికే కమలాపూర్ మండలంలో నచ్చిన వారిని సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఇప్పటికే ప్రజలు నమ్మకంతో వారిని ఎన్నుకున్నారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు మాత్రం ఎవరికి వారే గెలుపొందిన పంచాయితీలను వారి ఖాతాలలో జమచేసుకుంటున్నారు. రేపు బుధవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని 84 గ్రామపంచాయితీలలో 2021 ఉప ఎన్నికల్లో స్థానిక నాయకుల చేతిలో మోసపోయిన ఓటర్లు మరోసారి వారిని అమ్ముకోకుండా లక్షలు, కోట్లు సంపాదించకుండ తగిన గుణపాఠం చెప్పడానికి ఓటర్లు సన్నద్ధం అయ్యారు. ఎక్కడ చూసిన నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో అత్యధిక గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఇద్దరు అభ్యర్థులు, బిఆర్ఎస్ తరుపున ఇద్దరు అభ్యర్థులు, బిజెపి పార్టీ తరుపున ఇద్దరు ఇద్దరు అభ్యర్థులతో పాటు ఒకటి ఈటల వర్గమని, మరోకటి బండి సంజయ్ వర్గమని ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ గ్రామాలలో పంచాయితీ ఎన్నికల పరంపర కొనసాగుతుంది. ఏదిఏమైన్పటికి మూడు రాజకీయ పార్టీ నాయకులు గ్రామాలలో వారు చేస్తున్న ప్రచారంలో ఎదో ఒక వర్గం ఆ పార్టీ నేతకు నిత్యం దూరమవుతునే ఉన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్లను నాయకులు పార్టీలు మారి అమ్ముకున్న సంఘటనను ఐదేళ్లు గడుస్తున్న ఆ నాయకులను ఆ మోసం చేసిన వ్యక్తులను నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. దీనితో నియోజకవర్గంలో నేతలపై ఓటర్లకు సంకల్పం రోజు రోజుకు సడలిపోతున్నది.. కేవలం గ్రామాలలో ఉన్న అభ్యర్థుల సత్ప్రవర్తణ మీదనే ఓటర్లు గురి చూసి ముందుకు సాగుతున్నారు. రేపు రాబోయే తీర్పు నియోజకవర్గంలో సరికొత్తగా ఉంటుందని ఓటర్లు గ్రామాలలో తెగేసి చెబుతున్నారు. వేచి చూడాల్సిందే.

# మానకొండూర్ మండల గెలుపొందిన సర్పంచులు

మానకొండూర్: ప్రభాతవార్త :




మానకొండూర్ మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 29 గ్రామ పంచాయితీలకు సర్పంచులుగా గెలుపొందిన వారు. 1.అన్నారం గ్రామ సర్పంచ్ బొట్ల స్వరూప కిషన్(కాంగ్రెస్), 2.శంషాబాద్ మెరుగు కళావతి సంపత్(బీఆర్ఎస్), 3 పెద్దూరుపల్లి, ఆర్.హరీష్ (కాంగ్రెస్), 4.రాఘవాపూర్ వెన్న అనిల్(కాంగ్రెస్), 5.మద్దికుంట, బుర్ర శ్రీధర్ గౌడ్(కాంగ్రెస్), 6.ఖాదర్ గూడెం కనవేని అక్షయ శ్రీనివాస్(కాం గ్రెస్), 7.జగ్గయ్యపల్లి, పాకాల వందనదామోదర్ రెడ్డి(కాంగ్రెస్), ఊటూర్, వెలిశెట్టి కళ్యాణి కిషోర్(కాంగ్రెస్), 9.నిజాయితీ గూడెం, బోళ్ల సరితమురళి(కాంగ్రెస్), 10.వేగురు పల్లి, పడాల సత్యనారాయణ(బీఆర్ఎస్), 11.వన్నారం, తాళ్లపల్లి సంపత్(బిఆర్ఎస్), 12.శ్రీనివాస్ నగర్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్(బీఆర్ఎస్), 13.రంగపేట, కొత్త రాంరెడ్డి(కాంగ్రెస్), 14. లలితపూర్, పుల్లూరి శారదశ్రీనివాస్(బీఆర్ఎస్), 15.పోచంపల్లి, అంబటి స్వామి ముదిరాజ్(బీజేపీ), 16.కెల్లేడు, ఆడెపు రజిత విజయ్(బీజేపీ), 17. వెల్ది, పెంచాల కిషన్ రావు(కాంగ్రెస్), 18.చెంజర్ల, గొల్లెన కనుకవ్వకొమురయ్య(కాంగ్రెస్), 19. ముంజంపల్లి నందగిరి కనకలక్ష్మి మ్రవీంద్రాచారి(కాంగ్రెస్), 20.మానకొం డూర్ తాళ్లపెల్లి వర్షినిశేఖర్ గౌడ్(బీఆర్ఎస్), 21.దేవంపల్లి, బండారుపల్లి శ్రీనివాస్ గౌడ్(బీఆర్ఎస్), 22.ఈదులగట్టెపల్లి, మీస సత్యనారాయణ (కాంగ్రెస్), 23.గంగిపల్లి, వాల ప్రదీప్ రావు(బీఆర్ఎస్), 24.లింగాపూర్, మోటం సమ్మవ్వసమ్మయ్య (కాంగ్రెస్), 25.లక్ష్మీపూర్, ఎద్ల సత్యనారాయణ(స్వతంత్ర అభ్యర్థి ), 26.గట్టుదుద్దెనపల్లి, కనకం సుజాతసంపత్(కాంగ్రెస్), 27.పార్వంది కిషన్(బీఆర్ఎస్), 28.బంజేరుపల్లి తోట లతశ్రీనివాస్ (కాంగ్రెస్), 29. కొండపల్కల, మాడ లక్ష్మీత రుపతిరెడ్డి (కాంగ్రెస్)సర్పంచ్లుగా విజయం సాధించారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మం డలం రామంచ గ్రామానికి చెందిన ఈరవేణి రాజు అనే రైతు తన పెంపక పాడి ఆవు వ్యవసాయ పొ లంలో మేత మేస్తూ విద్యుత్ షాక్కు గురై చనిపోయినట్లు రైతు తెలి పాడు. రైతు మాట్లా డుతూ తన వ్యవసాయ పొలంలో ట్రాన్స్ఫార్మర్ అత్యంత కిందికి ఉండడం, ఆవు మేత మేస్తూ ట్రాన్స్ఫార్మర్ దగ్గరకు వెళ్లడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపాడు. ట్రాన్స్ఫార్మర్ సమీపంలో కింద ఎర్త్ ఉండడం ఆ ఎర్త్ కు పశువు తగలడంతో ప్రమాదం సంభవించినట్లు రైతు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ ఎత్తు తగినంతగా లేకపోవడం వల్లనే ఈ ప్రమాదం సంభవించినట్లు రైతు తెలిపారు. ఆవును రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ తన వల్ల కాలేదని రైతు బోరున విలపిస్తున్నాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

# విత్తన ఆర్గనైజర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**- రాష్ట్ర రైతు నాయకులు విక్రమ్ రెడ్డి వేము**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రైతులు లెక్కలేని కష్టాలు పడి పంట పండిస్తే అట్టి రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అరి గోస పెడుతున్న విత్తన ఆర్గనైజర్పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని రైతు రాష్ట్ర నాయ కులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ పరాజి తులు జర్నలిస్ట్ విక్రమ్ రెడ్డి వేముల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ .జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని కోసునూర్ పల్లె గ్రామంలో పలువురు రైతులు రిషి విత్తన కంపెనీ ఆర్గనైజర్ కర్ర ప్రభాకర్ రెడ్డి రైతులను నష్టపెడుతున్నారని కొందరు స్థానిక నాయకులను దగ్గర పెట్టుకొని వరి కేంద్రంగా రైతులను ఆశ పెడుతూ వరి విత్తనోత్పత్తి అటూ హైబ్రిడ్ ఇటూ ఓపి సాగుకు ఉసిగొల్పుతూ గత సంవత్సర కాలంగా వందలాది ఎకరాలలో సాగు చేపిస్తూ ఎంతో మంది రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటు సొమ్ము చేసుకుంటున్న అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ఉండటం హృదయ విదారకరమని ఈ అంశాన్ని మండల జిల్లా యంత్రాంగం దృష్టికి ముఖ్యంగా విత్తన చట్టం జిల్లా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకోవడం శూన్యం అవ్వడమే కాకుండా సంబంధిత విత్తన కంపెనీ ఆగడాలు మరింత ఎక్కువ అయ్యాయాని నిబంధనలు పాటించకుండా రైతులకు చెల్లించాల్సిన సొమ్ము ఎప్పుడు సకాలంలో చెల్లించకపోవడం తో రైతులు ఇబ్బందులకు గురవుతూ నానా తంటాలు పడుతున్న అన్నారు అధికారులు ఎవరికీ పట్టనట్టు వ్యవహరించడంతో కొందరు అధికారులతో, నాయకులతో రహస్య ఒప్పందాలు కారణం అయ్యి ఉండవచ్చునని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం సదురు డీలర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టకపోతే ఊరుకునేది లేదని, తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపడుతాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# నాడు ఎంపీటీసీలు.. నేడు సర్పంచులుగా ఎన్నిక..

**-ఎంపీటీసీగా చేసిన అభివృద్ధి సర్పంచ్గా గెలిపించింది అంటున్న అభ్యర్థులు**

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఎన్నికల్లో ఒక మినీ సంగ్రామాన్ని తలపించాయి. మాజీ అభ్యర్థులు, యువతరం కొత్త తరం నాయకులు హోరాహోరిగా పోటీపడ్డారు. గతంలో సర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థులు కొందరు ఓడిపోగా మరికొందరు గెలుపొందారు అలాగే గతంలో నరసింహుల పల్లె ఎంపీటీసీగా పనిచేసిన ఎడ్ల సుసిన్ సృజన, కోల్వాయ్ గ్రామ ఎంపీటీసీగా పనిచేసిన రంగుల లక్ష్మణ్ లు మళ్లీ సర్పంచ్ గా గెలుపొందారు. నరసింహుల పల్లె గ్రామంలో ఇద్దరు అభ్యర్థులు హోరాహోరీగా పోటీ పడగా వారికి పోలైన ఓట్లు మొత్తం 1647. అందులో నుండి చెరుకూరి నీరజ 543, ఎడ్ల సృజన 1050 ఓట్లు పోలయ్యాయి. ఎడ్ల సుశీన్ సృజన తన సమీప అభ్యర్థిపై 507 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. కోల్వాయి గ్రామంలో మొత్తం 1665 ఓట్లు పోల్ అయినాయి. అందులో నలుగురు అభ్యర్థులు పోటీ పడగా రంగు మల్లేష్ 74, శాఖ పురం రామచంద్రం 52, జక్కుల చంద్రయ్య 434, రంగు లక్ష్మణ్ ఇ 592 ఓట్లు జక్కుల లక్ష్మణ్ తన సమీప అభ్యర్థి పై 58 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి కొల్వాయి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులు సుశిన్ సృజన , రంగు లక్ష్మణులు మాట్లాడుతూ ఎంపీటీసీగా గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులే తమను మళ్లి గెలిపించాయని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని మమ్ముకాకుండా నర్సింహులపల్లె, కోల్వాయి గ్రామాలను ఆదర్శ గ్రామంలుగా తీర్చిదిద్దుతామని అద్భుతమైన అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. తమకు సర్పంచ్ గా గెలవడానికి ఓట్లు వేసిన ప్రజలకు సహకరించినటువంటి యువతకు గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# నాడు ఉప సర్పంచ్గా నేడు గ్రామ సర్పంచులుగా

**ఉప సర్పంచ్ పదవిలో చేసిన సేవ కార్యక్రమాలే సర్పంచ్ గా గెలిపించాయింటున్న అభ్యర్థులు**

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. మండలంలోని చాలా గ్రామాలలో చివరి ఓటూ వరకు ఎన్నిక తీవ్ర ఉత్కంఠను రేపాయి. మండలంలోని రెండు గ్రామాలలో గతంలో ఉపసర్పంచులుగా పనిచేసిన నాయకులు మళ్లీ సర్పంచులుగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని బీర్పూర్ గ్రామంలో గతంలో ఉప సర్పంచ్ గా పని చేసిన అలమట్ల హరీష్, మరియు తాళ్ల ధర్మారం గ్రామం ఉప సర్పంచ్ గా పనిచేసిన చల్ల లక్ష్మణ్ భార్య చల్ల వినోద సర్పంచుగా గెలుపొందారు. బీర్పూర్ గ్రామంలో మొత్తం 2005 ఓట్లు పోలుకాగా సైండ్ల శ్రీనివాస్ 824, సామల్ల గంగాధర్ 50, జూపల్లి అనిల్ 110, అలమట్ల హరీష్ కు 1405 ఓట్లు పూలు కాగా అలమట్ల హరీష్ 581 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది బీర్పూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అదేవిధంగా తాళ్ల ధర్మారం గ్రామంలో గతంలో ఉప సర్పంచ్ గా పనిచేసిన చల్ల లక్ష్మణ్ భార్య చల్లవినోద సర్పంచ్ గా గెలుపొందారు. తాళ్ల ధర్మారం గ్రామంలో ఇద్దరు అభ్యర్థులు పోటీ పడగా 671 ఓట్లు పోలయ్యాయి. అందులో ఏనుగు రజిత 300, చల్ల వినోద 360 ఓట్లు పొందారు. 60 ఓట్ల మెజార్టీతో చల్ల వినోద సర్పంచ్ గా ఎన్నికయ్యారు. గతంలో ఉప సర్పంచ్ గా పనిచేసిన సమయంలో గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తాము చేసిన సేవలే తమను మళ్లీ గ్రామ సర్పంచులు గా ఎన్నికల్లో ఎన్నికలగా చేశాయని తెలిపారు. గ్రామ సర్పంచ్ గా గెలవడానికి సహకరించినటువంటి బీర్పూర్ గ్రామ ప్రజలు, తాళ్ల ధర్మారం గ్రామ ప్రజలు యువతకు మద్దతుదారులకు చల్ల లక్ష్మణ్ వినోద, అలమట్ల హరీష్ లు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



ఈరోజు కోరుట్లలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కిగౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాట నాయకుడు మధు యాస్కి గౌడ్ గారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తి మధు యాష్కి గారు అని అన్నారు. పార్లమెంట్ లోపల పార్లమెంటు బయట తెలంగాణ సమాజంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించారని నాయకులు అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ఆమోదింప చేయడంలో ప్రముఖ పాత్ర వహించారని నాయకులు అన్నారు ఈ ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు లీ దీ రిజ్వాన్,రియాజ్,లీ. దీ నజు,ఉప సర్పంచ్ సూరినేని అరుణ్ రావు, మంద రంజిత్ మ్యాదరి లక్ష్మణ్,చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్, అమీర్, ముకేశ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, సోమవారం మల్యాల మండలం మానాలలో సర్పంచ్ గా ఎన్నికైన పాపారావు, ఉప సర్పంచ్ జమున తోపాటు వార్డు సభ్యులు ఎమ్మెల్యే సత్యం సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అందరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలతో పాటు గ్రామాల లో చేపడుతున్న పలు అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాల కు ఆకర్షితులై నూతనంగా ఎన్నికైన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు,

## ఎన్నికల్లో విజయం సాధించిన భార్యాభర్తలకు సన్మానం



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం మ్యాడం పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భార్యాభర్తలిద్దరూ వార్డు మెంబర్లు గా విజయం సాధించడంతో పాటు భర్త ఉప సర్పంచ్ గా కూడా ఎన్నిక కావడంతో గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు, వివరాలలోకి వెళితే, మ్యాడం పల్లి లో యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షులు , బిజెపికి చెందిన కొక్కెర మల్లేష్ యాదవ్ 1 వార్డులో, అతని భార్య లలిత 8 వార్డ్ లో పోటీ చేసి గెలుపొందారు, అంతేకాకుండా మల్లేష్ యాదవ్ ను మెజార్టీ వార్డు సభ్యులు ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు, దీంతో భార్యాభర్తలు ఇద్దరు పంచాయతీ పాలకమండలిలో భాగస్వామ్యం కాగా వీరి ఎన్నిక పట్ల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందనలు తెలుపుతూ సన్మానించారు, సోమవారం తక్కలపల్లి ప్రైవేట్ పాఠశాల కు చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు దండు అశోక్, కొండ బత్తిని గంగాధర్ లు వారి శిష్యుడైన మల్లేష్ ను అభినందించారు,

## అండర్ 17 విభాగంలో తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో ఈ నెల 12,13, 14 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన తైక్వాండో నేషనల్ పూమ్సే రిఫరీ సెమినార్, డాన్ ప్రమోషన్ టెస్టులో మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల, మెట్పల్లి అకాడమీకి చెందిన పది మంది ఫైటర్స్ తైక్వాండో ప్లేయర్స్ అండర్ 17 విభాగంలో తైక్వాండో బ్లాక్ బెల్ట్ ను



ప్రముఖ సౌత్ కొరియన్ మాస్టర్ వాన్ యాంగ్ లీ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 8వ డాన్ ఇంటర్నేషనల్ తైక్వాండో డైరెక్టర్ ఎట్ సౌత్ కొరియా ఎంబసీ మెంబర్ చేతుల మీదుగా స్వీకరించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్, తైక్వాండో నేషనల్ కోచ్ నేషనల్ రిఫరీ నావనంది రమేష్ తెలిపారు. ఇంత చిన్న వయసులో అండర్ 17 విభాగంలో అత్యంత కష్టసాధ్యమైన తైక్వాండో బ్లాక్ బెల్టు సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్లేయర్స్ వరుసగా నావనంది జశ్వంత్ , పోగుల అమిత్యా, పోకతోటి రిశ్వంత్, బర్మా రిషిత , చెలివేరి అశ్విక, పారిపెల్లి మణికంఠ, భూక్య అశ్విత్ , మ్యాన విశ్వక్ , కొండ్ర ధన్విన్, గోనె సంజయ్ లను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, టి ఎస్ టి ఏ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్, టీఎస్ టీఏ ట్రెజరర్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గందే సంతోష్ కుమార్ లు అభినందించారు.


## అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

కథలాపూర్, ప్రభాతవార్త :



కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను పలకరిస్తూ ఆ అయ్యప్ప యొక్క కరుణ కటాక్షాలు అందరికీ మెండుగా కలగాలని తెలిపారు. అలాగే నూతనంగా గ్రామ సర్పంచిగా ఎన్నికైనటువంటి కుంటాల లక్ష్మి, నరేష్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి పై ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్నినెరవేరుస్తూ ఎల్లవేళలా ప్రజల కొరకై పాటుపడుతూ గ్రామ అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని అందుకు కావలసిన సహకారాలు అందించడంలో తాను వెన్నుదన్నుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల్ కాంగ్రెస్ నాయకుడు కాయితి నాగరాజ్, రాష్ట్ర చేనేత కార్యవర్గ సభ్యుడు పులి హరిప్రసాద్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజి రవి, బొమ్మెన గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు కారపు గంగాధర్, లవన్ కుమార్, అంజా గౌడ్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# కోరుట్ల వార్త



## సర్పంచ్ మకిలీ దాసును సన్మానించిన కేటీఆర్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి సర్పంచ్ గా ఎన్నికైన సర్పంచ్ మకిలీ దాసును రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బిఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మీ నరసింహారావులు సన్మానించారు. మేడిపల్లి గ్రామపంచాయితీ ఎన్నికల చరిత్రలో రికార్డ్ స్థాయి మెజారిటీతో గెలుపొందినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, మల్లారెడ్డి , ఆర్మూరి హరీష్, తోపారపు నవీన్, నీలం నవీన్ కుమార్,చారి, దబ్బా బాబు గౌడ్, మకిలి రాక్, ఆర్మూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు దుప్పట్ల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



శ్రీ శివమార్కండేయ కోటినవదుర్గ దేవాలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్ దీపారాణి కుమారుడు జిల్లా యశ్వంత్ యూఎస్ఏ పుట్టినరోజు సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ తల్లిదండ్రులు, పద్మశాలి సంఘ నాయకులు గడ్డం మధు, 32వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీ నారాయణ, పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఆలయ కమిటీ డైరెక్టర్లు అడెపు నరేష్, అందె సురేష్, రుద్ర సురేష్ , దైవశెట్టిలు అల్లె లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ పాల్గొన్నారు.

## మెట్టు దాసుకి డాక్టరేట్ అవార్డు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత మెట్టు దాస్ కు టోలాస మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ సామాజిక సేవా విభాగం లో గౌరవ డాక్టరేట్ అవార్డు నుతనెల 14వ తేదీన ఔరంగాబాద్ లో ప్రధానం చేశారు. దాస్ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ యువకులను చైతన్యం చేస్తూ విద్యార్థులకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి నందుకు గౌరవ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు. డాక్టరేట్ రావడానికి కృషి చేసిన యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితి శంకర్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు .

# ప్రమాదపు అంచున... కూలీల ప్రయాణం

**-కూలి పనులు లభించక ఇతర ప్రాంతాలకు వెళుతున్న మహిళ కూలీలు**

**-గూడ్స్ వాహనాలలో ప్రయాణం**

**-పట్టించుకోని అధికారులు**

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణానికి చెందిన పలులు మహిళా వ్యవసాయ కూలీలు స్థానికంగా పనులు దొరకకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలకు ప్రాంతాలకు కూలి పనులకు వెళుతున్నారు మీరు ఆ పనులకు వెళ్లేటప్పుడు గూడ్స్ వాహనాలలో వెళ్లడంతో 20 నుండి 30 మంది మహిళలు ఆ వాహనములు పోతున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే వారి పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను చేరవేయరాదు కానీ గత కొన్ని రోజులుగా నిత్యము చొప్పదండి పట్టణము నుండి కరీంనగర్ రాణి పురం కొత్తపల్లి తదితర అంతాలకు కూలీలు ప్రమాదపంచున ప్రయాణం చేస్తూ వెళుతున్నారు అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు చొప్పదండి పట్టణంగా ఏర్పడడంతో ఉపాధి హామీ పనులు స్థానికంగా లేవు దీంతో వారు ఇతర ప్రాంతాలకు పత్తి మిర్చి పనులకు వెళ్తున్నారు గతంలో



కూలీలు వెళుతున్న వాహనాలు ఢీ కొట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి ప్రమాదాలు జరగకముందే అధికారులు తేరుకొని ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు స్థానికంగా వ్యవసాయ కూలీలకు పనులు కల్పించేలా ప్రభుత్వము ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు

## సర్పంచ్ గా గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**-సర్పంచ్ అభ్యర్థి నల్ల నీరజ సతీష్ రెడ్డి**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సర్పంచ్ గా గెలిపిస్తే గొల్లపెల్లి మండల కేంద్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి నల్ల నీరజసతీష్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో మద్దతు దారులతో కలిసి గ్రామంలో వాడవాడల ప్రచ్నార నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల నీరజ సతీష్ రెడ్డి మాట్లాడుతూ స్పానర్ (పాన) గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉన్నదని అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. యువకుల కోసం జిమ్ తో పాటు,గ్రామంలో దీర్ఘ కాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలలో తను తన భర్త ముందుంటూ విస్తృతంగా సేవలందించామని సమాజ శ్రేయస్సు కోసం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో సేవలందిస్తానని స్పానర్ (పాన) గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ప్రజలందరి ఆశీస్సులతో గెలుపై ధీమా వ్యక్తం చేశారు.

## జిల్లాలో మూడో దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

కాటారం సబ్ డివిజన్ పరిధిలో డిసెంబర్ రేపు జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. కాటారం సబ్ డివిజన్‌లోని మహాదేవపూర్, కొయ్యూరు, కాటారం, మహాముత్తారం మండలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేటి (15-12-2025) సాయంత్రం 5గంటల నుండి సైలెంట్ పీరియడ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కావున పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందన్నారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడటం నిషేధమన్నారు. అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లకు వెలుపల ఒకే ఒక్క సహాయక బూత్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు నిర్వహించినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.

## ఎన్నికల్లో ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలి

అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి

కాటారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కాటారం ఎంపిడివో కార్యాలయంను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి సందర్శించి ఎలక్షన్‌కు సంబంధించిన ఏర్పాట్లు గురించి, కౌంటింగ్ ఏర్పాట్ల గురించి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ వద్ద కూడా పరిశీలించారు. ఎలక్షన్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడివో అడ్డూరి బాబు, యంపివో పిల్లి వీరస్వామి, ఆర్‌ఓలు, యంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ**

**-రెండవ దశ ఎన్నికల విధులకు గైర్హాజర్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఇవి చట్టబద్ధమైన బాధ్యతలని 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 2వ దశ జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన 73 మంది పిఓ, ఓపిఓలకు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎన్నికల విధులకు హాజరు కాకపోవడం తీవ్రంగా పరిగణించబడుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోలింగ్ సమయంలో విధులకు హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, ఎందుకు ఎన్నికల సంగం నిబంధనలు మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశిత గడువులోపు సరైన వివరణ ఇవ్వని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 17వ తేదీన జరుగనున్న 3వ దశ ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, గైర్హాజరు అయితే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు.

## ఎన్నికల సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

మూడవ విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు విధులు కేటాయించిన సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాటారం, మల్హార్, మహదేవపూర్, మహాముత్తారం మండలాల్లో 3వ విడత జరుగనున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 17వ తేదీన ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిలకు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియలో మినహాయింపు కల్పించామని తెలిపారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన స్పష్టంచేశారు. 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ చేసినట్లు ఆయన తెలిపారు.

## నూతన సర్పంచ్‌కి సన్మానం

తరిగొప్పుల, డిసెంబరు 15 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండల పరిధి జాలుబాయ్ తండా నూతన సర్పంచ్‌గా ఎన్నుకోబడిన సభవత్ అల్పతి నాయక్ దంపతులను స్థానిక ప్రభుత్వ పాఠశాల సిబ్బంది మర్యాద పూర్వకంగా సోమవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మూడో విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పెగడపల్లి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. 17న జరిగే ఎన్నికలలో జోనల్ ఆఫీసర్లుగా నలుగురు, ప్రొజ్డింగ్ ఆఫీసర్లు గా 27, పోలింగ్ ఆఫీసర్లుగా 300 మంది సిబ్బంది ఎన్నికలలో విధులు నిర్వహిస్తారన్నారు. సామాగ్రి పంపిణీకి 8 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎంపీఓ శశి కుమార్ రెడ్డి, ఏ పీ ఎం రఘువరన్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**-పోలీస్ సిబ్బందికి ఎస్పీ సంకీర్త్ దిశా నిర్దేశం**

**-ఎన్నికల సన్నద్ధత, మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన**

మహదేవపూర్, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఎన్నికల విధుల గురించి మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, తగిన సూచనలు చేశారు. సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా, విధులు నిర్వహించాలని అన్నారు. అలాగే మెడిగడ్డ బ్యారేజ్‌ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్, ఎస్సై-2 సాయి శశాంక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హామీలు విస్మరించిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అమలుకు సాధ్యంకానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేసిందని, ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం ఆయన మండలంలోని వెంకట్రావుపల్లి, చెల్పూర్, రాజపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి బిఆర్ఎస్ మద్దతుదారుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కదాన్ని కూడా అమలు చేయక ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని అన్నారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420లా వ్యవహరిస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతును రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని ఆయన గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన



ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటిని నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలన్ని బిఆర్ఎస్ హయాంలో ప్రారంభించినవేనని ఆయన స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్‌ను గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేట్ మాజీ ఛైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పంజాల సదానందం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లపై దుర్భాషలాడిన వారిపై చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించిన అంగన్వాడి టీచర్ల పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కటకం రజిత డిమాండ్ చేశారు, మండలంలోని పలు గ్రామాలలో బిఎల్ఓ విధులను అంగన్వాడి టీచర్లకు అప్పగించారని, విధుల్లో ఉన్న బిఎల్ఓ లపై దుర్భాషలాడుతూ, దురుసుగా ప్రవర్తించి, తమను మానసికంగా ఇబ్బందులపాలు చేస్తున్న పలువురుపై సోమవారం మల్యాల తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు, విధుల్లో ఉన్న తమపై దౌర్జన్యంగా మాట్లాడడం తమకు రక్షణ లేకుండా పోయిందని ఇబ్బందులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా వారు ఫిర్యాదు చేశారు, కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు,

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు

-- కార్మిక హక్కుల పోరాటాల రథసారథి సిఐటియు

**కమలాపూర్, ప్రభాత వార్త:** 18వ ఆల్ ఇండియా మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ హమాలి యూనియన్ మండల అధ్యక్షులు పురుషోత్తం, దాసరి రవీందర్ లు మాట్లాడుతూ.... కార్మిక హక్కుల సాధన కోసం పోరాడే రథసారథి సిఐటియు అని వారన్నారు. రాబోయే కాలంలో కార్మిక హక్కుల కోసం దిశ నిర్దేశం చేసే మహాసభలు జరగబోతున్నాయని, మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నట్లు వారి



పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం మూలంగా కార్మికులకు నష్టం చేసి చర్యలు తీసుకొస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు పుల్ల సాంబయ్య, పుల్ల రమ, శనిగరపు స్వరూప, పుల్ల కుమారస్వామి, జన్ను సాంబయ్య, వేల్పుల సునిత, పుల్ల రాజేష్, హమాలీ కార్మికులు కొయ్యడ ఐలయ్య పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు ఆటల పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రిటైర్డ్ ఉద్యోగులకు క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో వాకింగ్, షాట్ పుట్, క్యారం, మొదలైన పోటీలు నిర్వహించారు. సంఘ సభ్యులు సుమారు వంద మంది క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల్లో విజేతలకు త్వరలోనే బహుమతులు అందజేయడం జరుగుతుందని సంఘ అధ్యక్షులు ఉస్మాని పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గంజి జనార్ధన్, కోశాధికారి దుర్గాజి, సభ్యులు జయ రామిరెడ్డి, వి. లక్ష్మయ్య, మాడిశెట్టి నర్సయ్య, ఫిజికల్ డైరెక్టర్లు కొన్ని రాజిరెడ్డి, వెంకటరెడ్డి, ఇలాసాగరం వీరస్వామి, లక్ష్మినారాయణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల.

సీనియర్ సిటిజన్‌ల లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా జడ్జి




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్ లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ పెద్దపల్లి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి సోమవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులు ఎస్.అశోక్ కుమార్, లీగల్ వాలంటరీ ఎస్.మల్లేష్ అందుబాటులో ఉంటారని, పిల్లలతో సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధ తల్లిదండ్రులు ఇక్కడ తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, న్యాయ సేవ ప్రాధిక సంస్థ అధికారులు శేఖర్, అశోక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు

జిల్లాలో అక్రమ మద్యంపై నిఘా

98 కేసులలో 1525 లీటర్ల మద్యం



**సిజ్ సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను కఠినంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 11 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయం,రవాణాపై నిఘా ఉంచి ఆకస్మిక దాడులు నిర్వహించి 98 కేసుల్లో 1525 లీటర్ల అక్రమ మద్యంను సీజ్, రూ. 23,28,500/ నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్నవారు,గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిని 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# 18 వ మహాసభలను విజయవంతం చేద్దాం

సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** సిఐటియు అఖిలభారత 18 వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. సోమవారం సిఐటియు కార్యాలయం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత 18 వ. మహాసభలు విజయవంతం కావాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ప్రతి సిఐటియు నాయకులు , కార్యకర్తలు ఇండ్ల మీద మరియు కార్యాలయాల వద్ద సిఐటియు జెండాలను ఎగురవేయాలని సిఐటియు అఖిలభారత మరియు రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బి.వై. నగర్ అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయం ముందు సిఐటియు సీనియర్ నాయకులు తన్నీరు లక్ష్మిరాజం చేతులమీదుగా జెండా ఆదిత్యంచడం జరిగిందన్నారు. కార్మిక వర్గ హక్కుల సాధన కోసం , సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న కార్మిక హక్కుల సారధి పోరాటాల వారధి సిఐటియు అఖిలభారత 18 వ మహాసభలు డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం నగరంలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభలు విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి బడా కార్పొరేట్లు పెట్టుబడుదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ , అన్నల్దాస్ గణేష్ , దాసరి రూప , సురేష్ , కమలాకర్ , సుల్తాన్ నర్సయ్య , గడ్డం రాజశేఖర్ , బింగి సంపత్ , సూరం వీరేశం తదితరులు పాల్గొన్నారు



## తంగళ్ళపల్లి మండలంలో గెలుపొందిన సర్పంచ్ లు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా,32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.83.47 పోలింగ్ శాతం గా నమోదు అయింది.మండలంలో 30 గ్రామ పంచాయతీలుగాను 3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 27 గ్రామాలకు పోలింగ్ నిర్వహించారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సారంపల్లి,తంగళ్ళపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఏకగ్రీవ గ్రామాల సర్పంచులు గండి లచ్చపేట జంగిటి అంజయ్య, వేణుగోపాల్ పూర్ రమాదేవి మల్లారావు,బాల మల్లు పల్లె సర్పంచ్ గా యాద ఎల్లయ్య,ఇందిరా నగర్ సర్పంచ్ గా చిట్యాల దేవేంద్ర వెంకన్న,బద్దెన పల్లి సర్పంచ్ గా సిలివేరి లావణ్య చిరంజీవి,పద్మ నగర్ సర్పంచ్ గా మోర నిర్మల,టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గా గడ్డం రచన మధుకర్, బస్వాపూర్ సర్పంచ్ గా పూర్మాని శేఖర్ రెడ్డి, రామన్న పల్లె సర్పంచ్ గా ఆత్మకూరు అనిల్, సారంపల్లి సర్పంచ్ గా గుగ్గిళ్ళ లావణ్య నరసయ్య, నేరెళ్ల సర్పంచ్ గా పొన్నం లచ్చయ్య,జిల్లెల్ల గ్రామ సర్పంచ్ గా దుబ్బాక రజిత రమేష్,అంకుశపూర్ సర్పంచ్ గా అంచె శ్రీనివాస్ రెడ్డి,మండేపల్లి సర్పంచ్ గా గదగోని సాగర్,దేశాయ్ పల్లె సర్పంచ్ గా కంకణాల రజిత రమేష్,అంకిరెడ్డిపల్లి సర్పంచ్ గా రాగుల రాజి రెడ్డి,పద్మనగర్ సర్పంచ్ గా మోర నిర్మల,గోపాల్ రావు పల్లె సర్పంచ్ గా గుండు ప్రేమ్, నర్సింహులపల్లి సర్పంచ్ గా చెక్కపల్లి శరణ్య లింగారెడ్డి,చీర్లవంచ సర్పంచ్ గా వేల్పుల రేణుక రాజు,రామచంద్రాపూర్ సర్పంచిగా గధం శ్రీనివాస్,లక్ష్మీ ్మపూర్ సర్పంచ్ గా నాయిని సాయి కృష్ణ,చిన్న లింగాపూర్ గ్రామ సర్పంచ్ శ్యాగ విజయ దేవేందర్,తంగళ్ళపల్లి సర్పంచ్ గా మోర లక్ష్మీ ్మరాజం,ఓబులాపూర్ సర్పంచ్ గా కొమ్మట పరుశరాములు,రాళ్లపేట సర్పంచ్ గా బాలసాని పరశురాములు,కస్బె కట్కూర్ సర్పంచ్ గా మార్వాడీ స్వాతి అంజి,చింతలఠాణ సర్పంచ్ గా గుర్రం



అనసూర్య,పాపయ్య పల్లె సర్పంచ్ గాచెన్నవేని పర్శరాములు,మల్లాపూర్ సర్పంచిగావెన్నమనేని లావణ్య రమణారావు లు ఘనవిజయం సాధించారు.

## ప్రజా పాలనకు పల్లె ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.ప్రజాపాలనకు పల్లె ప్రజల బ్రహ్మరథం పట్టారని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు తంగళ్లపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 9మంది గెలవడం దీనికి నిదర్శమన్న కేకే అన్నారు.రెండో విడతలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, వార్డు మెంబర్ లను కేకే మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి అభ్యర్థులకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గెలుపుతో బిఆర్ఎస్ బీటలు పారినై అని అన్నారు.మేమే నియంతలం అనుకున్న వాళ్ళ కు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ విజయం అని అన్నారు గత పాలన అరాచకాలను చూసి ప్రజలు ప్రజా పాలనకు పట్టం కట్టిర్రు అని అన్నారు.కొన్ని గ్రామాల్లో మా పార్టీ అభ్యర్థులే



ఇద్దరు పోటీ చేయడం వళ్ళ విజయవకాశాలు తగ్గాయి అయినా కూడా మాకు ఓటింగ్ శాతం పెరిగింది అని అన్నారు.గ్రామల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తా అండగా ఉంటా అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ, కార్స్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లో ఎన్నికైన నూతన సర్పంచ్ లు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సర్పంచులను ఎమ్మెల్యే షాలువాతో సత్కరించి అభినందించారు.గ్రామ అభివృద్ధికి అనునిత్యం కృషి చేయాలనీ నూతన సర్పంచులకు ఎమ్మెల్యే సూచించారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా పొట్ల లింగం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రేపాక గ్రామ ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షుడుగా పొట్ల లింగం సోమవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రవ ంలోట్రాక్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షులతో పాటు కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు గొర్ల యాదగిరి,కార్యదర్శి కొలుపుల లక్ష ్మణ్,కోశాధికారి రోండ్ల రాజేందర్ రెడ్డీతో పాటు ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ ఖాతం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:రాష్ట్రంలోని పంచాయతీ ఎన్నికల్లో రెండు విడతలలో బిఆర్ఎస్ పార్టీ ఖాతం అయిందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్పు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండవ విడుతలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందనీ అన్నారు.కేటీఆర్ కేవలం పరువు కోసం ఆత్మీయ సమ్మేళనం పెట్టుకున్నాడు అని అన్నారు.మూడో విడుత జరిగే ఎన్నికల ప్రచారంలో కోసమే కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో 80 దాటలేదు 60 దగ్గరే బిఆర్ఎస్ ఆగిపోయింది అన్నారు. జిల్లాలో 83 సీట్లు గెలిచామంటున్నావు, పేర్లు చెప్తావా కేటీఆర్ అని ప్రశ్నించారు.ఎన్నికల్లో గెలువ లేక తప్పుడు అంకెల గారడీతో కేటిఆర్ పరవు నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్క సీటు ఎక్కువ గెలిచి పరువు కాపాడుకో అన్నారు. మూడు విడుతల అయ్యాక ఆత్మీయ సమ్మేళనం పెట్టుకోవాలి కానీ రెండు విడుతల్లో పోయిన పరువు కాపాడుకోవడం కోసం కేటిఆర్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారన్నారు .లీగల్ సెల్ పార్టీని కాపాడుకోవడానికే అన్నారు అధికారం అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు వేధించారు.రెండు విడతల్లో రాష్ట్రంలో జిల్లాలో కాంగ్రెస్ దే హవా.మీ ఇంటి పత్రికలో రాయకుంటే మేము ఏం చేస్తాం అన్నారూ.మొదటి రెండు దశల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు.వేములవాడ నియోజకవర్గంపరిధిలో మీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్వంత ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు అన్నారు.బీజేపీ అభ్యర్థి స్వంత ఊరిలో,గత మీ పార్టీ ఎమ్మెల్యే ఊరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచారన్నారు. మీరు పదేళ్ళలో పది రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు.మీ ప్రభుత్వం బకాయిలు చెల్లించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య , దేవయ్య, బాలరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు




## కేటీఆర్ ను కలిసిన తంగళ్ళపల్లి ఉపసర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి ఉప సర్పంచ్ గా ఎన్నికై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో ఆసాని శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డికి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,బిఆర్ఎస్ యూత్ నాయకులు నవీన్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు..

## కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లో ఎన్నికైన నూతన సర్పంచ్ లు సోమవారం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోపాల్గొన్న కేటీఆర్ సర్పంచులను షాలువాతో సత్కరించి అభినందించారు.గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలనీ నూతన సర్పంచులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు.

## రికార్డు నెలకొల్పిన యువ సర్పంచ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామానికి ఆదివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ రికార్డు సృష్టించారు.ప్రత్యర్థులను దరి దాపులకు రాకుండా ఘన విజయం సాధించారు. గ్రామములో 2336 మంది ఓటర్లుండగా 1926 ఓట్లు పోలయ్యాయి. అందులోఏకంగా 1158 ఓట్ల మెజారిటీ సాధించి జిల్లాలోనే ప్రముఖ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి గెలిపించిన గ్రామ ప్రజలందరికి రుణపడి ఉంటానని,గ్రామ అభివృద్ధి లక్ష ్యంగా పని చేస్తానని విజయ్ గౌడ్ పేర్కొన్నారు.

# పరమపవిత్రం.. ధనుర్మాసం

మహా విష్ణువుకు ప్రీతికరం..


నేటి నుండి ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు..

సుప్రభాతానికి బదులుగా తిరుప్పావై..

వైష్ణవ ఆలయాల్లో భక్తుల కిటకిట

జిల్లా కేంద్రంలో ధనుర్మాసం ఉత్సవాలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..**



ధనుర్మాసం.. శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరం. దివ్య ప్రార్థనకు.. సూర్యోదయానికి ముందే విష్ణువు ఆరాధనకు.. అత్యంత పవిత్రమైనదీ మాసం. సూర్యుడు ధనుస్సు నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకూ అంటే భోగి పండుగ వరకు కొనసాగుతుందీ మాసం. ఈ సమయంలో అందరికీ గుర్తుకు వచ్చేది గోదాదేవి చేసిన తిరుప్పావై వ్రతం. ఈ వ్రతం వల్ల శ్రీ మహాశిష్ణువు..నిత్యం దీపారాధన వల్ల మహాలక్ష్మి ్మ కరుణా, కటాక్షలు సిద్ధిస్తాయని నమ్మకం. 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఉత్సవాలు.. జనవరి 14వ తేదీ వరకు కొనసాగనుండగా, ఈ ధనుర్మాస ఉత్సవాలపై ప్రత్యేక కథనం..

ధనుర్మాసం వచ్చిందంటే.. ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. కార్తీక, మాఘ, శ్రావణ మాసం.. ఇలా ఈ నెలలకు మాత్రమే ప్రాధాన్యత ఉన్నదని భావిస్తారు. కానీ, ధనుర్మాసానికి కూడా చాలా ప్రత్యేకత ఉన్నది. విష్ణు ఆలయాల్లో ఈ నెల 16వ తేదీన ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మాసమంతా ప్రత్యేక పూజలు కొనసాగుతుంటాయి. భక్తులు వేకువజామునే ఆలయాలకు వచ్చి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భోగితో (14వ తేదీ) ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి జనవరి 11 కూడారై ఉత్సవం , 14తేదీల్లో శ్రీ గోదారంగునాథుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చుకులు తెలిపారు. ఈ వేడుకతో ఈ మాసం ముగుస్తుందని పేర్కొన్నారు.

**గోదాదేవి కళ్యాణం..**

ధనుర్మాసం పురస్కరించుకొని ఆలయాల్లో ఆండాళ్ పూజ, తిరుప్పావై పఠనం, గోదాదేవి కళ్యాణం, విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విష్ణు చిత్తడి కుమార్తె గోదాదేవి.. మానవ మాత్రులకు కాకుండా శ్రీ రంగనాథుడినే వివాహం చేసుకుంటానని దీక్షకు చేపడుతుంది. ధనుర్మాసంలో వేకువజామునే లేచి నిత్యం విష్ణువుకు పద్యం (పాశురం రూపంలో) రచించేది. అలా 30 పాశురాలను ఆ మాసంలో రచించి, వాటిని విష్ణువుకు అంకితం చేసింది. ఆమె భక్తికి మెచ్చిన విష్ణువు ప్రత్యక్షమై.. శ్రీరంగం రమ్మని అమెకు సూచిస్తాడు. ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పడంతో, ఆయన గోదాదేవిని తీసుకొని శ్రీరంగం చేరుకుంటాడు. రంగనాథస్వామితో వివాహం జరిగినంతనే గోదాదేవి ఆయన పాదాల చెంత మోకరిల్లి స్వామిలో అంతర్లీనమైపోతుంది. అలా గోదారంగనాథుల కళ్యాణం జరుగుతుంది. అప్పటి నుంచి విష్ణు ఆలయాల్లో ధనుర్మాసంలో శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహిస్తారు. వేడుక చూసిన వారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని ప్రతీతి. శ్రీ మహావిష్ణువును ఆరాధించేందుకు, ఆయన అనుగ్రహాన్ని పొందేందుకు ధనుర్మాసం విశిష్టమైనదిగా చెప్పబడుతుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసం వెళ్లే రెండ్రోజుల ముందు శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని నిర్వహించి, స్వామివారి పల్లకీని ఊరేగిస్తారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో అర్చకులు వెకువ జామున స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెలపాటు సుప్రభాతానికి బదులు తిరుప్పావై పఠనం చేస్తూ, అర్థాన్ని, ధనుర్మాసం ప్రత్యేకత, విశిష్ఠతను భక్తులకు వివరిస్తున్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేసించే భోగి వరకు (సంక్రాంతి ముందు రోజు) ధనుర్మాసం కొనసాగుతుందని అర్చకులు తెలిపారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైనదని అంటున్నారు. ధనుర్మాసమంతా గోదాదేవి(ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో విష్ణు వత్రం చేపట్టి స్వామి వారిని కీర్తిస్తారు. భూదేవి అవతారమైన ఆండాళ్ తల్లి రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అంటే ప్రవిత్రమైన, పావై అంటే వత్రం అని అర్థం. ఈ మాసంలో వైష్ణవ ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేయడం మంచిదని అర్చకులు చెబుతున్నారు. జనవరి 11, 14వ తేదీల్లో ఆలయాల్లో శ్రీ గోదారంగనాథుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చుకులు తెలిపారు. వేకువ జామునే భక్తులు ఆలయాలకు చేరుకొని, స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దీంతో ఆలయాలు కిటకిటలాడనున్నాయి.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జగిత్యాల జిల్లాలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు 1306(పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ), ఇతర పోలింగ్ అధికారులు1706 (ఏపివో )లను మూడవ విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 6 మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా నోడల్ అధికారులు మదన్మోహన్, రేవంత్ వివరించారు.

## రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ పాత్ర కీలకం..

మధు యాష్కీ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మాజీ ఎంపీ మధు యాస్కి గౌడ్ కీలకపాత్ర పోషించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మధు యాష్కీ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..పిసిసి ప్రచార కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ను బలోపేతం చేయడంలో మధుయాష్కి గౌడ్ కీలకపాత్ర పోషించారుతెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా పార్లమెంటులో తెలంగాణ అంశాన్ని చర్చకు లేవనెత్తి తెలంగాణ ఆవశ్యకతను చాటి చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకీకృతం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వివిధ పార్టీలను ఒప్పించడంతోపాటు సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించి రాష్ట్ర ఏర్పాటులో మధుయాష్కి గౌడ్ ఎనలేని పాత్ర పోషించారు.రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో మధుయాష్కి గౌడ్ కాంగ్రెస్ పార్టీని జాతీయ స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, లక్షీ ్మపూర్ సర్పంచి స్వామి రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్షి ్మ దేవేందర్ రెడ్డి తాటిపర్తి రామచంద్ర రెడ్డి రఘువీర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల వార్త



## ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులను సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామం నూతనంగా గెలుపొందిన ఉపసర్పంచ్, వార్డు మెంబర్స్ సోమవారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలువగా గెలుపొందిన ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిల్కూరి రాజన్న,కుర్మా రమేష్,ఒల్లాల రాజశేఖర్, బుర్ర వేణు, గనివేని నవీన్, గడ్డి మల్లేష్,ఎడ్ల మాధవిమల్లేష్,గుండేటి శ్రీకాంత్,జుంగోని అజయ్,రెంటం గంగారెడ్డి, గోసంగారి నాగరాజు,మెల్ల లక్ష ్మణ్,సిరికొండ గణేష్, బిరుదుల లచ్చన్న,బోనగిరి నడిపి గంగన్న, మామిడి పెల్లి రాజేందర్,మడ్డి మల్లేష్, అటుకుల సులోచన,బాపూరపు గంగన్న తదితరులు పాల్గొన్నా

## ఉత్కంఠ రేపిన రేకులపెల్లి సర్పంచ్ ఎన్నిక

-ఒక్క ఓటు మెజార్టీతో వరించిన విజయం

-ప్రతి ఒక్క ఓటు విలువైనదే..

-చాటి చెప్పిన రేకులపల్లి గ్రామపంచాయతీ నిర్ణయం

**బీర్ పూర్ ప్రభాత వార్త.**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో తీవ్ర ఉత్కంఠ రేపిన సర్పంచ్ ఒకే ఒక్క మెజార్టీతో అభ్యర్థిని వరించిన గతంలో 2018లో కూడా మండలంలో మంగేళ గ్రామంలో ఒక్క ఓటుతో అభ్యర్థుల గెలుపోవటంలా నిర్ణయం జరిగింది మళ్లీ ఇప్పుడు రేకులపల్లి గ్రామంలో అదే పరిస్థితి రిపీట్ అయింది. రేకులపల్లి గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక పోటీ హోరాహోరీగా సాగింది. కౌంటింగ్ పూర్తయ్యేటప్పుడు నువ్వా నేనా అన్నట్టు అభ్యర్థులు పోటీపడ్డారు. చివరి వరకు తీవ్ర ఉత్కంఠ రేపిన తీరు. చూసినవారు ప్రతి ఒక్కరి ఓటు విలువైనది అని ఇంత హోరాహోరీగా సాగిన పోరులో ఒకే ఒక్క ఓటు తేడాతో అభ్యర్థి ఓడిపోవడం ఒక్క ఓటు మెజార్టీతో విజయం సాధించడం ఎవరి ఊహకు కూడా అందని విషయం అని తెలుస్తుంది. ఇంత అద్భుతమైన విజయం ఉత్కంఠతో సాగిన కౌంటింగ్ లో విజయం సాధించిన అభ్యర్థి శేఖర్ తీవ్ర భావోద్వేగానికి లోనయారు.గ్రామంలో మొత్తంగా 702 ఓట్లు పోలుకాగా కందేపల్లి విద్యాసాగర్ 319 ఓట్లు రాగా, బౌత్ రాజేష్ కు 33 ఓట్లు, విజయం సాధించిన కోకపల్లి శేఖర్ కు 320 ఓట్లు ఒక్క ఓటునే అభ్యర్థుల జయప్రజయాలను తారుమారు చేశాయి.అందుకే చెప్తారు ప్రతి ఒక్క ఓటు విలువైనది అని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి అని ఈ రేకుల పెల్లి గ్రామ పంచాయతీ ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా తెలుస్తుంది.నా ఓటుతో ఏమవుతుంది ఎవరు గెలుస్తారు అని ఆలోచించే ప్రజలు ఇలాంటి గ్రామ పంచాయతీల గురించి తెలుసుకుని తమ ఓటు ఎంత విలువైనదో తెలుసుకుంటే బాగుంటుంది.ఏది ఏమైనా విజయం సాధించిన అభ్యర్థి శేఖర్ ప్రజలు తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి రేకులపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తనకు సర్పంచుగా అవకాశం కల్పించిన రేకులపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు తనకు మద్దతుగా నిలిచిన మద్దతు దారులకు ధన్యవాదములు తెలిపారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**-నూతన సర్పంచులకు**

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు. మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధం, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీరు, విద్యుత్‌వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినప్పుడు వారి అభిమానాన్ని చూరగొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో లబ్ధిపొందడం వల్లనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంగట్టారన్నారు. ఇదే హవా మూడో విడత ఎన్నికల్లోనూ కొనసాగుతోందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండని, అందుకే పలు గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ పడ్డారని, ఈ కారణంగానే ఆయా గ్రామాల్లో గెలుపు చేజారిపోయిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, మానకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, గట్టు తిరుపతి, మధుకర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి కవ్వ పద్మ, చింతల పద్మ, నేరేళ్ల విజయ్ గౌడ్, ఎస్.రమేశ్, నవీన్ రెడ్డి, బుర్ర శ్రీధర్, రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, హరీష్, మీస సత్యనారాయణ, పాకాల వందన, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, ముస్కుల శ్రీనివాస్ రెడ్డి, ఆర్ తిరుమల్, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి, శ్రీకాంత్ గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, అచ్యుత్ గౌడ్, టేకుమల్ల అంజయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బలపరిచిన అనేక మంది సర్పంచులు , ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందగా అనేక మంది గ్రామ పంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను నమ్మి అభివృద్ధి నీ కాంక్షించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం రేషన్ కార్డులు ఉచిత కరెంట్ ఉచిత బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో పండగలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుంది. ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేసిన



జగిత్యాల ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను భారీ మెజారిటీలతో గెలిపించారు. నా పై నమ్మకం తో నేను బలపరిచిన అనేక మంది సర్పంచులు వారి పాలకవర్గ సభ్యులు నాతో కలిసి నడవడానికి ముందుకు వచ్చారు వారికి నా శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతుతో గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచన చేస్తున్నారని అందులో భాగంగానే కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపే సాక్ష్యం అని అన్నారు. గిరిజన గ్రామాలు తండా లకు నిధుల కోసం జిల్లా మంత్రిని కోరడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే. ముఖ్య మంత్రి ,జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహకారం తో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మండల నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సురేందర్ రావు, రౌతు గంగాధర్, గోడిసెల గంగాధర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాయకుడు సర్పంచ్‌గా ఎన్నిక

**ప్రజలకు అండగా ఉండే నాయకుడిని వరించిన విజయం**

**బీర్ పూర్ ప్రభాతవార్త.**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కమునూరు గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలు తీవ్ర ఉత్కంఠ రేపాయి. ప్రచారంలో అభ్యర్థులు హోరాహోరీగా పోటీపడినప్పటికీ చివరికి విజయం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు వ్యవసాయం చేసుకునే రైతు అయినా తోట శ్రీనివాస్ కు వరించింది. కమునూర్ గ్రామంలో మొత్తంగా 507 ఓట్లు పోలుకాగా తోట శ్రీనివాస్ కు 269 ఓట్లు, తాటి అంజయ్య 238 ఓట్లు పోలయ్యాయి. 31 ఓట్ల తేడాతో శ్రీనివాస్ కు విజయం వరించింది. ఏది ఏమైనా రైతులతో నిత్యం కలిసిమెలిసి ఉండి అధికారం ఉన్న లేకున్నా గతంలో ప్రజలకు సహాయపడిన అనుభవం ఉన్న నాయకుడికే ప్రజలు పట్టం కట్టారని తెలుపుతున్నారు. గ్రామ సర్పంచ్ గా తనకు ఈ అవకాశం కల్పించిన కమునూరు గ్రామ ప్రజలకు చాలా రుణపడి ఉన్నానని ప్రజలు తనపై నిలబెట్టుకున్న నమ్మకాన్ని హామీలను నెరవేరుస్తానని కమునూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి అభివృద్ధి బాటలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించినటువంటి గ్రామ ప్రజలకు మద్దతు దారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్ వార్త

## ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు మణిజ్యోతిక్ గౌడ్ ఎంపిక

**తిమ్మాపూర్ ప్రభాతవార్త:**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అండర్ 14 క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్గునూర్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అల్గునూర్ కు చెందిన బుర్ర మణిజ్యోతిక్ గౌడ్ సత్తా చాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుర్ర మణిజ్యోతిక్ గౌడ్ ను అల్గునూర్ వాసులు, కోచ్ తదితరులు అభినందించారు.

## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

**-నిరుద్యోగ యువతకు గ్రూప్ I, గ్రూప్ 2**

**స్టేషనరీ అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తా**

**-ఇందుర్తి సర్పంచ్ అభ్యర్థి సిరిపల్లి విజయ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే, ప్రజా క్షేత్రంలో ఉంటూ గ్రామ అభి వృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తానని ఓదెల మండలం ఇం దుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సిరిపల్లి విజయ ముక్త కంఠంతో కోరారు. తాను గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ముందుండి కృషి చేస్తున్నానని, అధికారం కోసమో, డబ్బు సంపాదించడం కోసమో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిల్చోలేదని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు బరిలో నిలిచానని అన్నారు. ఎంతోమందికి గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేశారని, ఏనాడు గ్రామాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, కానీ తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఊరిలోని శివాలయంలో నిత్య దీపారాధన జరిగేలా చూస్తానని, గ్రామ సచివాలయాన్ని అదే స్థలంలో నిర్మిస్తానని, గ్రామ దేవత పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం చేపడుతానని, త్రాగు నీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరిస్తానని, గ్రామంలోని నిరుద్యోగ యువకులు యుపిఎస్సి, గ్రూప్ 1, గ్రూప్ 2 లాంటి పోటీ పరీక్షకు ప్రిపేర్ అయ్యేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేయించి, అందులో అన్ని పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎక్కడైతే అవసరం ఉన్న చోట కనీస రోడ్ల సౌకర్యం కల్పిస్తానని, గ్రామంలో ఎక్కడా చీకటి ఉండకుండా వీధి దీపాలను ఏర్పాటు చేయించి, నిరంతరం వెలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. మురుగు కాల్వలను ప్రతిరోజు శుభ్రం చేయించి, కాలువలు లేని ప్రాంతంలో కొత్తగా కాలువల నిర్మాణం చేయిస్తామని అన్నారు. పేద బీద వారికి, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని అర్హులకు కేటాయించేందుకు పని చేస్తానని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్.. బెదిరింపుల వైపు బిఆర్ఎస్..

### కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పకుండా మడమ తిప్పకుండా వ్యయ ప్రయాసాలకు ఓర్చి, సంక్షేమ పథకాలు ప్రజల దగ్గర చేరుస్తుంటే మరో పక్క బిఆర్ఎస్ పార్టీ బెదిరింపులకు పాల్పడుతూ అభివృద్ధిని అడ్డుకుంటుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సోమవారం మూడోవ విడుత ప్రచార చివరి రోజు హుజురాబాద్, వీణవంక, ఇల్లంద కుంట, జమ్మికుంట మండలాల లోని గ్రామాలలో సుడిగాలిలా పర్యటించి, అభివృద్ధికి బాటలు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రణవ్ బాబు ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. రేపు జరగనున్న మూడో విడుత సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందుతే మరింత అభివృద్ధికి తోడ్పాడుతామని ప్రణవ్ బాబు ప్రజలకు వివరించారు. ప్రచారానికి చివరి రోజు కావడతో మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డిపేట, జూపాక, మడిపల్లి, వీణవంక, హిమ్మత్‌నగర్ గ్రామాలలో సుడిగాలిలా పర్యటించారు. గ్రామాగ్రామాన ఒడితల ప్రణవ్‌కు ప్రజలు, ముఖ్యంగా మహిళలు మంగళహారుతులు పడుతూ, బాణసంచా పేలుస్తూ డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామాలలో ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉండి, గ్రామాలలో సమస్యలను పరిష్కరించకుండ ఇప్పుడు ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడడం హస్యాస్పదంగా ఉందని, నియోజకవర్గంలో బెదిరింపు రాజకీయాలు చేయడం తప్ప.. ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిందేమిలేదని ప్రణవ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కార్యకర్తలపై





బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, అండగా నేనున్నానని ఆయన గ్రామాలలో అభయం ఇచ్చారు. హుజురాబాద్‌లో ఒక్కసారి ఓడిపోతే వెంటనే పక్క ప్రాంతానికి వెళ్లిన నాయకుడు మనకు అవసరమా..? అని ప్రణవ్ ప్రజలను ప్రశ్నించారు. ప్రజలను పట్టుకుని ఉండే నాయకులు ఇక్కడ అవసరమని, ఓట్లకోసం వచ్చే నాయకులను ప్రజలు పట్టించు కోనవసరం లేదన్నారు. రెండు సంవత్సరాల కాలంలో తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రానున్న మూడేళ్లలో ఏం చేస్తాడని ప్రణవ్ ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి దిక్కులేదని అలాంటప్పుడు బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే ఏం ఉపయోగం ఉంటుందని ఊరికి మంచి చేసే నాయుకలను ఎన్నుకోవాలని అప్పుడే ఊరు అభివృద్ధి జరుగుతుందని ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో జరుగుతున్న ఓటింగ్‌లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని, మీ అభివృద్ధికి నేను అండగా ఉంటానని ఒడితల ప్రణవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, పొనగంటి మల్లయ్య, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, సుంకరి రమేష్, కొల్గూరి కిరణ్, పర్శురాం రావు, ఎర్రం సతీష్ రెడ్డి, మేకల తిరుపతి, అనుమాల్ల సురేందర్‌రెడ్డి, అనుమల్ల భాస్కర్ రెడ్డి, వేముల పుష్పలత, ముద్దమల్ల రవిలతో పాటు పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితీ పరిధిలో ఐదుగురికి మించి గుమికూడరాదు..

### కరీంనగర్ సిపి గౌస్ అలం..

### ఐదు మండలాలలో నిషేదాజ్ఞలు.. జారీ..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మూడు దశల్లో నిర్వహిస్తున్న పంచాయితీ ఎన్నికలలో ఈ నెల 17వ బుధవారం మూడోవ దశ ఎన్నికలు జరగనున్న కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంద కుంట, సైదాపూర్ మండలాల పరిధిలో ఎన్నికల నియమ నిబంధనలు దృష్టిలో పెట్టుకుని 15వ తేది సోమవారం సాయంత్రం 5గంటల నుండి 17వ తేది బుధవారం రాత్రి 11.59 నిమిషాల వరకు నిషేదాజ్ఞలు అమలులో ఉంటాయని శాంతి భద్రతలను కాపాడడం కోసం గ్రామపంచాయితీ పరిదిలో పౌరులు ఐదుగురు కంటే మించి గుమికూడరదాని ప్రచారాలు చేయరాదని



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం హుజురాబాద్ సబ్ డివిజన్ పరిదిలో జరుగుతున్న ఎన్నికలపై ఉత్తర్వులు జారీ చేసారు. స్థానిక పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత్ (బిఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద ఉత్తర్వులు జారీ చేసారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఈ నిషేదాజ్ఞలను ఉల్లఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ గౌస్‌అలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో సాగేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని పార్టీల వారు సహృదయంతో సహకరించాలని కమీషనర్ గౌస్ అలం విజ్ఞప్తి చేసారు.

# కమ్యూనికేషన్ రంగంలో వస్తున్న మార్పులను గమనించాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కమ్యూనికేషన్ రంగంలో వస్తున్న మార్పులను అధ్యాపకులు గ్రహించి విద్యార్థులకు అవగతం చేయాలని ఇస్రో ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్ ఏఎన్ సత్యనారాయణ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఏఐ డ్రైవర్ ఇన్నోవేషన్ ఇన్ కమ్యూనికేషన్స్ అండ్ విఎల్ఎస్ఐ అండ్ ఛాలెంజర్స్ అనే అంశం పై వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన్స్ టు గ్రాస్ రూట్ లెవెల్ అంతరిక్ష పరిశోధనలు క్షేత్రస్థాయికి అనే అంశం మీద ఆయన మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో ప్రపంచంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని, అందులో మనదేశం కూడా ముందంజలో ఉన్నదని, ఇటీవల చంద్రయాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన విషయము మీకు అందరికి తెలుసునని అన్నారు. అంతరిక్షంలో ఉన్న శాటిలైట్స్ ఎప్పటికప్పుడు మనకు సిగ్నల్స్ అందించి ఎంతో సమాచారాన్ని చేరవేస్తున్నాయని, మనము ఉపయోగించే జిపిఎస్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం అంతరిక్ష పరిశోధన ఫలితమేనని అన్నారు. వ్యవసాయ రంగంలో మనము మరింత ముందుకు వెళ్లవచ్చునని అన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో పరిశోధనలు, ప్రాజెక్టులు చేయుటకు



ఎంతో అవకాశం ఉన్నదని, ఇస్రోకు సంబంధించిన ప్రాజెక్టు కూడా విద్యార్థులు, అధ్యాపకులు చేయాలని, దేశ సాంకేతిక ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ లలో వస్తున్న కొత్త కొత్త మార్పులను అధ్యాపకులు నేర్చుకోవాలన్నారు. అటల్ వారి సహకారంతో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని అన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులను తెలుసుకొని సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేయించాలని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ అన్ని శాస్త్రీయ సాంకేతిక రంగంలో ఉపయోగిస్తున్నారన్నారు. రాబోయే అన్ని సాంకేతిక పరికరాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీతో అనుసంధానం చేయబడి ఉంటాయన్నారు. ఈ వర్క్ షాప్ లో ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ బి. రమేష్, సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్యాం సుందర్, సహ సంబంధమైన కర్త లలిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



# ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నేతల ధర్నా

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జరిగిన ప్రచార సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతను బిఆర్ఎస్ పార్టీలో పార్టీ డబ్బులతో ఇంటిని నిర్మించుకొన్నాడని పరోక్షంగా విమర్శించాడు. ప్రచార సభ ముగిసిన తర్వాత సమాచారం అందుకొన్న అదే గ్రామానికి చెందిన గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేశ్ రెడ్డి లు నర్సింగాపూర్ లో ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో కు దిగి, అనుచిత వ్యాక్యాలను నిరూపించాలని లేనట్లయితే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నన్ను గెలిపించండి... గ్రామాభివృద్ధికి కృషి చేస్తా....

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని రామకృష్ణాపూర్ రెండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ మహిళ స్థానానికి కేటాయించబడింది. ఈ స్థానం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దాసారపు శాంత - సారయ్య బరిలో నిలిచారు. సోమ వారం ప్రచారములో భాగంగా గ్రామంలో కుల బలంతో ఇంటింటికి వెళ్ళి గ్రామంలో పేరుక పోయిన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ఒక్కసారి అవకాశమివ్వండని గ్రామస్థులను వేడుకుంది.

# కమలాపూర్ జై హనుమాన్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా దుండ్ర రాజు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలోని జై హనుమాన్ ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా దుండ్ర రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఉపాధ్యక్షు డిగా కిన్నెర మహేందర్, గూడెం రమేష్ నియమి తులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ మౌటం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బండి శ్రీను, సహాయ కార్యదర్శి మోటం అశోక్, ముఖ్య సలహాదారునిగా వనం రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ సభ్యుల సహకారంతో జై హనుమాన్ ఆటో యూనియన్ ను సమర్ధవంతంగా నడిపించి, సభ్యుల సంక్షేమానికి, ఆటో యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తారని దుండ్ర రాజు అన్నాడు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బంపర్ మెజారిటీతో దండే విజయకేతనం



**జూలపల్లి మండలంలోనే రికార్డ్ గెలుపు**
**వెంకటేష్‌కే పట్టం కట్టిన నమ్ముకున్న ప్రజలు**
**అబ్బాపూర్ గ్రామాన్ని అమ్మలా చూసుకుంటా**
**జిల్లాలోనే ఆదర్శవంతమైన జీపీగా తీర్చిదిద్దుతా**
**ఓటర్ల రుణం తప్పక తీర్చుకుంటా**

**-అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు**

జూలపల్లి,ప్రభాత వార్త:

జూలపల్లి మండలంలో ఆదివారం జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో బంపర్ మెజారిటీతో దండే వెంకటేశ్వర్లు విజయకేతనం ఎగరవేశారు. అబ్బాపూర్ గ్రామం నుంచి పోటీ చేసిన దండే కు ప్రజలు పట్టం కట్టారు.1094 ఓట్లు సాధించి 809 ఓట్ల రికార్డు మెజారిటీతో గెలిచారు. జూలపల్లి మండలంలోని రికార్డు మెజారిటీతో గెలిచిన దండే వెంకటేశ్వర్లు విషయం పట్ల అబ్బాపూర్ గ్రామంలో హర్షా తిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అభిమానులు ఈ సందర్భంగా గెలుపు సంబరాలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. విజయకేతనం ఎగురవేసి రిటర్నింగ్ అధికారుల నుండి విన్నింగ్ సర్టిఫికెట్ పొందిన సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామాన్ని అమ్మలా చూసుకుంటా అని తను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజానీకానికి అన్నివేళలా తోడుగా నిలుస్తానని,ఓటర్ల రుణం తప్పక తీర్చుకుంటా అని హామీ ఇచ్చారు.జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన మద్దతే గ్రామ అభివృద్ధి కోసం సైతం ఇదే విధమైన మద్దతు ప్రజలు అందించాలని కోరారు.ప్రజా ఆలోచన విధంగా పరిపాలన సాగిస్తానని చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత పోలింగ్‌కు ప్రజల సహకారం అవసరం

**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

పెద్దపల్లి బ్యూరో-ప్రభాతవార్త:

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ పరిధిలోని రాఘవాపూర్, అప్పన్నపేట, పెద్ద కల్వల, సుల్తానాబాద్ మండలం, ఎలిగేడు మరియు పోత్కపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడుకోవాల్సి న అవసరంపై అవగాహన కల్పించారు.డీసీపీ మాట్లాడుతూ. స్వేచ్ఛా యుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని డీసీపీ గారు ప్రజలను కోరారు. పోలింగ్ రోజున తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలి. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ మరియు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలి. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం, గొడవలు చేయడం లేదా ఉద్రిక్తత సృష్టించడం చేయరాదు. ఇతర



ఓటర్లను భయపెట్టడం, ప్రభావితం చేయడం లేదా ఓటు హక్కును అడ్డుకోవడం నేరమని పోలీసులు హెచ్చరించారు. మద్యం సేవించి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం, వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ శ్రీ జి. కృష్ణ గారు మరియు పెద్దపల్లి సీఐ శ్రీ ప్రవీణ్ కుమార్ గారు డీసీపీ గారితో కలిసి పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బందికి తిరుగు ప్రయాణ సౌకర్యం కల్పించాలి : ఎస్టీయూ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి తిరిగి ప్రయాణ సౌకర్యం కల్పించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్టియు )జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు బైరం హరికిరణ్ ,పాలెపు శివరామకృష్ణ కలెక్టర్ ని కోరారు.ఈ మేరకు సోమవారం వినతి పత్రం సమర్పించారు.వారు మాట్లాడుతూ ఇంతవరకు జరిగిన రెండు పేస్ లలో పోలింగ్ విధులు ముగిసే సరికి సిబ్బందికి అర్ధరాత్రి అవుతున్న సందర్భంగా వారికి, ముఖ్యంగా మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. జరగబోయే మూడో పేస్ లో ఇంటీరియర్ మండలాలు ధర్మపురి , బుగ్గారం, గొల్లపల్లి, వెలుగటూర్, ఎండపల్లి, పెగడపల్లి ఉండడం వల్ల పోలింగ్ ముగిసిన త ర్వాత అర్ధరాత్రి బస్ సౌకర్యం సరిగా ఉండద న్నారు...కావున జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రవాణా సౌకర్యం కల్పిం చాలని ఎస్టియు నాయ కులు కోరారు..



# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన పలువురు సర్పంచులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సర్పంచ్ ఎన్నికలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బలపర్చిన అభ్యర్థులు అత్యధికంగా గెలుపొందడంతో సర్పంచ్ అభ్యర్థులు ఇందిరా భవన్ లో సోమవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మేంబర్స్ లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.



# జూలపల్లి మండల నూతన సర్పంచులు వీరే





జూలపల్లి,ప్రభాతవార్త:

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జూలపల్లి మండలంలోని 13 గ్రామాల్లో నూతన సర్పంచులు గెలుపొందారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 7 గురు,కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 3 గురు,బిజెపి బలపరిచిన అభ్యర్థి 1,స్వతంత్ర అభ్యర్థులు 2 గెలుపొందారు.

# పెద్దపల్లి వార్త



# లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సీనియర్ సిటిజన్‌లు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

పెద్దపల్లి బ్యూరో-ప్రభాతవార్త:



లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సీనియర్ సిటిజన్‌లు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల.. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ..జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ పెద్దపల్లి ఆధ్వ ర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి సోమవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులు ఎస్.అశోక్ కుమార్, లీగల్ వాలంటరీ ఎస్.మల్లేష్ అందుబాటులో ఉంటారని, పిల్లలతో సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధ తల్లిదండ్రులు ఇక్కడ తమ ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, న్యాయ సేవ ప్రాధిక సంస్థ అధికారులు శేఖర్, అశోక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జూలపల్లి వాసి

జూలపల్లి,ప్రభాతవార్త:



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అక్షయ్ రాజ్ ఇటీవల సిరిసిల్ల జిల్లాలో 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ జట్టు కు ఎంపికైనా జూలపల్లి గ్రామానికి చెందిన ఓల్లోజి వైష్ణవి స్వామి కుమారుడు అక్షయ్ రాజ్, చిన్నప్పటి నుండి జూలపల్లి గ్రామంలో సీనియర్ క్రీడాకారుల నుండి ఓనమాలు నేర్చుకొని, 2024 లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వాలీబాల్ అకాడమీ కి ఎంపిక అయి అక్కడ రాష్ట్ర కోచ్ గుర్రం సంపత్ గౌడ్ దగ్గర మంచి మెళుకవలు నేర్చుకొని ఈ స్థాయి కి చేరుకోవటం చాలా గర్వకారణం,అలాగే జాతీయ స్థాయి క్రీడాలు పిలానీ ఝుంజుజూమ్ను డిస్ట్రిక్ట్ రాజస్థాన్ లో 16 21 వరకి 49 వ జాతీయ స్థాయి పోటీలు జరుగుతాయని రాష్ట్ర అధ్యకులు గజ్జెల రమేష్ బాబు,రాష్ట్ర సెక్రెటరీ ఎన్ వి హనుమంత్ రెడ్డి,రాష్ట్ర ట్రెజరర్ కొసరి కృష్ణ,ప్రసాద్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గిన్నె లక్ష్మణ్, అలాగే జిల్లా బాధ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రవీందర్,ఉపాధ్యాకులు గంగాధర్ గౌడ్,సెక్రటరీ రాజయ్య,కమలాకర్ రెడ్డి గ్రామ సీనియర్ క్రీడాకారులు గ్రామ ప్రజలు అభినందించారు

# దివ్యాంగుడికి వరించిన అదృష్టం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఓబుళా పురం గ్రామానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో సమ్మెట సతీష్ అనే దివ్యాంగుడికి ఉప సర్పంచ్ పదవి వరించింది.గ్రామ రెండవ వార్డు జనరల్ కు కేటాయించగా పోటీలో నిలిచి వార్డు సభ్యులుగా విజయం సాధించడముతోమిగతా వార్డు సభ్యులు సతీష్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అంగ వైకల్యం గ్రామ అభివృద్ధికి పాటుపడటం అడ్డుకాదని ఉప సర్పంచ్ సతీష్ తెలిపారు.

# మల్యాల ఉపసర్పంచ్"కుర్చీ" కిస్సా..!

### మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా

**మల్యాల , ప్రభాతవార్త** మల్యాల మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడింది, దీంతో ఉప సర్పంచ్ కుర్చీ ఎవరికీ వరిస్తుందో సస్పెన్స్ గా మారింది, ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగినప్పటికీ సర్పంచ్, వార్డు స్థానాల సభ్యుల ఫలితాలు వెల్లడించినప్పటికీ ఉప సర్పంచ్ ఎన్నిక కు ఏకాభిప్రాయం కుదరకపోవడం తో పాటు రాత్రి కావడం వల్ల మరుసటి రోజు కి వాయిదా వేశారు, సర్పంచ్ ఎన్నికల ఫలితాలు రాత్రి 10 వరకు వెలుపడడంతో, 16 వార్డు సభ్యులు గల పంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నికకు కనీసం 9 మంది సభ్యుల మెజారిటీ అవసరం కాగా, మూడు పార్టీలకు మెజారిటీ సభ్యులు లేకపోవడం తో ఉప సర్పంచ్ ఎన్నిక రాత్రి వేళ వద్దని, మర్నాడు చేసుకుంటామని పేర్కొనడంతో ఎన్నికల అధికారులు సోమవారం ఉదయం 10:30 కి ఎన్నికల నిర్వహణకు నోటీసు ఇచ్చారు, ఈ మేరకు సోమవారం గ్రామపంచాయతీలో రిటర్నింగ్ అధికారి ఉప సర్పంచ్ ఎన్నికకు ఏర్పాటు చేసినప్పటికీ, వార్డు సభ్యులు ఎవరు హాజరు కాలేదు, దీంతో మధ్యాహ్నం 12:30 వరకు అధికారులు సభ్యులకు సమయమిచ్చి వారు హాజరుకానందున జిల్లా ఎన్నికల అథారిటీకి




ఎన్నికకు సభ్యులు రానందున నిర్వహించలేదని పేర్కొంటూ సమాచారం అందించినట్లు మల్యాల ఈవో, శ్రీకాంత్ తెలిపారు, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ నిర్ణయం తమ చేతిలో లేదన్నారు, ఇదిలా ఉండగా , మెజారిటీ వార్డు సభ్యుల కోరం లేనందున , ఉప సర్పంచ్ అభ్యర్థి ఎన్నుకోవడంపై తర్జనభజనలు చేయడం వల్ల ఎన్నికల అధికారులు ఇచ్చిన సమయం కాస్త ముగిసింది, తిరిగి రాష్ట్ర ఎన్నికల అథారిటీ నిర్వహణపై తదుపరి ఆదేశాల కోసం వేచి చూడాల్సిందే,, ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడడం జగిత్యాల జిల్లాలో మల్యాల పంచాయతీ కావడం విశేషం,,,

# భర్త ఉప సర్పంచ్ భార్య వార్డు సభ్యురాలు

### ఆలుమగల గుర్తు ఒకటే,,,, పోలైన ఓట్లు కూడా సేమ్,,,,,,

### రామన్నపేటలో అరుదైన ఎన్నిక !

**మల్యాల, ప్రభాతవార్త** పోచమల్ల ప్రవీణ్ ,మంజు లవారిద్దరు భార్యాభర్తలు,,,,,, ప్రజా సేవ చేయాలాన్నదే వారి ఆశయం,,,,,, మల్యాల మండలం రామన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన వీరిద్దరూ 8,10 వార్డు స్థానాల్లో పోటీ చేశారు, వీరికి ఎన్నికల ప్రక్రియలో "స్టవ్ "గుర్తు కేటాయించగా,ఆదివారం జరిగిన ఎన్నికల్లో వీరిద్దరూ అనూహ్యంగా విజయం సాధించారు, విచిత్రం ఏమంటే,,,,,ఇద్దరికీ ఎన్నికల గుర్తు ఒకే రకమైన స్టవ్ గుర్తు రాగా, 8 వార్డులో ప్రవీణ్, 10 వార్డులో మంజుల విజయం సాధించారు, వీరిద్దరి



స్థానాలలో 93 ఫిగర్తో ఓట్లు రావడం విచిత్రం,,,, అంతేకాదు ప్రవీణ్ కు ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ పదవి కూడా దక్కింది, దీంతో గ్రామానికి సేవలందించేందుకు భార్యాభర్తలు ఉప సర్పంచ్, వార్డు మెంబర్ గా ఉమ్మడి అవతారమెత్తబోతున్నారు,,,, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు,

# అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్ ,వార్డు సభ్యులు దాది మోహన్, గజ్జెల రేవతిరవి, చిందం శ్రీనివాస్, వేముల ధనలక్ష్మి, చిప్ప స్రవంతిసురేశ్, దూస మధు, చిప్ప కమల, కట్ట కావ్య శ్రీవేణు, రామిడి శ్రీనివాస్, సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, చిప్ప చక్రపాణి,శ్రీనివాస్,గుండ రాజేశం, దూస రాజు, సుధాకర్,కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప శోభయాత్ర

### చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలో శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం అయ్యప్ప పూజల అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా శోభాయాత్ర అయ్యప్ప నామస్మరణతో కొనసాగింది పలువురు భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని ప్రసన్నులైనారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పొన్నం రాజేష్ దంపతులు సాంప్రదాయ బద్ధంగా స్వామివారి పట్టు వస్త్రాలను నగలను శోభయాత్రలో తలపై ఎత్తుకొని యాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేంసాని రవీందర్ యాదవ్ గొల్లపల్లి శ్రావణ్ కుమార్ అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చల్లా శివారెడ్డి స్వాములు బొడిగె వెంకటేష్ వెల్మ విజయేందర్ రెడ్డి అనుమండ్ల మహేష్ బొడుగే అజయ్ కుమార్ సింహాచలం హరికృష్ణ పొన్నం శ్రీనివాస్ పలువురు అయ్యప్ప భక్తులు ఆలయ కమిటీ పాలకవర్గం పాల్గొన్నారు



# ప్రమాదపు అంచున...

# కూలీల ప్రయాణం...

### కూలి పనులు లభించక ఇతర ప్రాంతాలకు వెళుతున్న మహిళ కూలీలు

### గూడ్స్ వాహనాలలో ప్రయాణం పట్టించుకోని అధికారులు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణానికి చెందిన పలులు మహిళా వ్యవసాయ కూలీలు స్థానికంగా పనులు దొరకకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలకు ప్రాంతాలకు కూలి పనులకు వెళుతున్నారు మీరు ఆ పనులకు వెళ్లేటప్పుడు గూడ్స్ వాహనాలలో వెళ్లడంతో 20 నుండి 30 మంది మహిళలు ఆ వాహనములు పోతున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే వారి పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను చేరవేయరాదు కానీ గత కొన్ని రోజులుగా నిత్యము చొప్పదండి పట్టణము నుండి కరీంనగర్ రాణి పురం కొత్తపల్లి తదితర అంతాలకు కూలీలు ప్రమాదపంచున ప్రయాణం చేస్తూ వెళుతున్నారు అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు చొప్పదండి పట్టణంగా ఏర్పడడంతో ఉపాధి హామీ పనులు స్థానికంగా లేవు దీంతో వారు ఇతర ప్రాంతాలకు పత్తి మిర్చి పనులకు వెళ్తున్నారు గతంలో కూలీలు వెళుతున్న వాహనాలు ఢీ కొట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి ప్రమాదాలు జరగకముందే అధికారులు తేరుకొని ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు స్థానికంగా వ్యవసాయ కూలీలకు పనులు కల్పించేలా ప్రభుత్వము ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు

# చొప్పదండి వార్త



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగళపల్లి సర్పంచ్

### చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన పెద్దెల్లి శారద సురేష్ బిఆర్ఎస్ పార్టీకి స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి అర్హులకు అందించాలని అభివృద్ధి విషయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒరుగల శేఖర్. తొంటి శ్రీనివాస్ పెద్దది మనోహర్ ఒరుగల తిరుపతి చందముండి శ్రీనివాస్ పెద్దెల్లి పృద్వి. కురుమ సంగం సభ్యులు పాల్గొన్నారు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్లభాషపై విద్యార్థులు పట్టు సాధించాలి

### కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్

**రామడుగు ప్రభాతవార్త,** ప్రతి విద్యార్థి ఆంగ్లభాషపై పట్టు సాధిస్తే భాషా పరిజ్ఞానం పెంపొందు తుందని సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో సోమవారం నిర్వహించిన ఆంగ్లమాన దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని



మాట్లాడారు విద్యార్థులు నిత్యం ఇంగ్లీష్ మాట్లాడడం వలన భాషాభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా పలు స్కిట్స్, ఎగ్జిబిట్స్తో విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రదర్శనలు దోహద పడతాయని పేర్కొన్నారు. ఇంగ్లిష్ డేతో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం,కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం పెరుగుతుందన్నారు.ప్రతిఒక్కరూ తమ నిత్యజీవితంలో ఇంగ్లిష్ మాట్లాడడం అలవాటు చేసుకుంటే ఈజీగా వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ఇంగ్లిష్ టీచర్స్ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులు ఆసక్తి చూపాలి

**మల్యాల, ప్రభాత వార్త** రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందే అవకాశం ఉందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ అన్నారు, సోమవారం ఆయన మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో ఉప్పు రాజిరెడ్డి కి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు, అధికారుల సూచనల మేరకు మండలంలో మరో నలుగురు రైతులు కూడా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు, ఈ సందర్భంగా రైతులకు ఆయిల్ ఫామ్ సాగు విధానం, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, లాభాల పట్ల వివరించారు, కారకరంలో లోహియా మేనేజర్ విజయ్ భరత్ ఉద్యమన విస్తీర్ణ అధికారి అనిల్ పాల్గొన్నారు,

# సమ్మక్క జాతరను భీమన్న ఆలయం ముస్తాబు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయాలను సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. జాతర ప్రారంభం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ నాగేశ్వర స్వామి ఆలయాలతోపాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడి చెరువు పార్కింగ్ ప్లేస్‌లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత దర్శనం, రూ.100 కోడె కట్ట దర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్లు సిద్ధం చేశారు. వీఐపీ రోడ్‌తో పాటు ఆలయ పరిసరాల వివిధ ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో వేములవాడకు తరలివచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# అమ్మ భోజనం బాగుందా..

## నిత్య అన్నదాన సత్రంలో భక్తులను అడిగి తెలుసుకుంటున్న ఈవో రమాదేవి

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సమ్మక్క సారక్క జాతర వచ్చే నెలలో ఉన్నందున వేములవాడ రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి క్రమక్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి సంతృప్తి చెందుతున్నారా అనే విషయంపై ఈవో రమాదేవి దృష్టి సారించారు. సోమవారం నిత్యాన్నదాన సత్రంలో భక్తులతో మాట్లాడుతూ



భోజనం ఎలా ఉందమ్మా అంటూ పలకరించారు. అదేవిధంగా క్యూలైన్లలో కూడా దర్శనాలు బాగున్నాయా రాజన్నను చూసినట్లు అనిపిస్తుందా అని అడిగి తెలుసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఆలయ ఈవో రమాదేవి పనితీరు పట్ల భక్తులు మెచ్చుకుంటున్నారు.

# రోడ్డు మధ్య వేలాడుతున్న విద్యుత్ వైర్లు

## భారీ వాహనాలకు ముప్పు

ప్రభాతవార్త కోనరావుపేట



మండల పరిధిలో ప్రధాన రహదారిపై విద్యుత్ వైర్లు ప్రమా దకరంగా వేలాడుతూ వాహన దారులకు తీవ్ర ప్రాణాపాయం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఎత్తైన గూడ్స్ వాహనాలు, ట్రాక్టర్లు, లారీలు రాకపోకలు సాగించే సమయంలో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. సెస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ సమస్య నెలల తరబడి అలాగే కొనసాగుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్ వైర్లు వాహనాలకు తగిలితే కరెంట్ షాక్‌తో భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత సెస్ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# రాయితీలు పొందాలంటే ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :

జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధన ధాన్య యోజన పథకంద్వారా వ్యవసాయ పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, ఉద్యాన, మత్స్యశాఖ ఇతర వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పథకాలద్వారా లభించే రాయితీలను పొందడానికి ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరని, జిల్లాలోని అందరూ రైతులు తప్పనిసరిగా వారి పరిధిలోగల వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా కాని, దగ్గర్లోని మీసేవ కేంద్రాలలో కానీ సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర-రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని, పీఎం-కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరన్నారు. రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుందని, బీమా, సబ్సిడీలు, రుణాలు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారు. ఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందని, భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభమన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి

## చందుర్తి సర్పంచ్ పులి సత్యం

చందుర్తి ప్రభాతవార్త:



గ్రామ ప్రజల సహకారంతో చందుర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని చందుర్తి గ్రామ నూతన సర్పంచ్ పులి సత్యం అన్నారు. సర్పంచ్ తో పాటు నూతన పాలకవర్గాన్ని దుర్గామాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగిందని, గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను ఎప్పటికప్పటికీ పరిష్కరిస్తానన్నారు. ఈనెల 20వ తేదీన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రజలందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణాన్ని తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. దుర్గా మాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని కలిసిన నూతన సర్పంచ్‌లు

తరిగొప్పుల, డిసెంబరు 15 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచి గెలిచిన నూతన సర్పంచులు జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డిని మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా కలిసిన వారిలో తరిగొప్పుల సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, పోతారం- సుంకు అంజయ్య, అబ్దుల్ నాగారం- కావటి సుధాకర్, మాన్సింగ్ తండ- కత్తుల కొమురయ్య, నర్సాపూర్- కొండ్ర తార, జాలుబాయ్ తండా - సభావత్ అల్వతి నాయక్, మరియపురం - ఎరువ సుజాత ఉన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి నూతన సర్పంచులకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దాడానికి ప్రజా సంక్షేమానికి తన వంతు సహకారం కూడా ఉటుందని తెలిపారు.

# వేములవాడ వార్త

# నూతన గ్రామపంచాయతీల సర్పంచ్, పాలకవర్గంకు ఘనంగా సన్మానం

## -మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త:



ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రుద్రంగి మండలం మానాల, గిరిజన తండాల నూతన గ్రామపంచాయతీల సర్పంచ్, పాలకవర్గంను సోమవారం మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ లోని తన స్వగృహంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మౌలిక సాదుపాయాలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాభివృద్ధిలో ఏదైనా సమస్యలు వచ్చి నిధులు అవసరం ఉంటే తనను సంప్రదిస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, సర్పంచ్లు బుర్ర శంకర్ గౌడ్, మాలోత్ రాందాస్, దేగావత్ సరిత, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, నాయకులు నాయిని రాజేష్, లక్కాకుల రమేష్, జూల భూమయ్య, బాధనవేని రాజన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో ఉచిత ఆరోగ్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ఫర్ కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ (ఇన్సోసెమ్) సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఇన్సోసెమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామానికి చెందిన 31 మందికి హెచ్‌బీవీ రక్త పరీక్షలతో పాటు షుగర్, రక్తహీనత (హిమోగ్లోబిన్), రక్తపోటు వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఆరోగ్య పరిరక్షణపై, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సోసెమ్ సంస్థ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తూ, ప్రజల ఆరోగ్య అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సోసెమ్ ఉద్యోగులు కల్పన, లక్ష్మణ్, ఆశ మంజుల తదితరులు పాల్గొన్నారు

# రాజన్న భీమన్న ఆలయాల్లో భక్తుల రద్దీ..

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలు లో పాల్గొన్నారు. 40 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# గోదావరి పరిక్రమ యాత్ర పీఠాధిపతులకు ఘన స్వాగతం

మంథని ప్రభాతవార్త;

గోదావరి పరిక్రమ యాత్రలో భాగంగా రాజేంద్ర దాస్ మహారాజ్ బృందావన్ మాలూక్ పీఠాధిపతి ఆధ్వర్యంలో 500 మంది పీఠాధిపతులకు సోమవారం విశ్వహింద పరిషత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గోదావరి పరిక్రమణ యాత్రలో భాగంగా పీఠాధిపతులతో నాసిక్ నుండి బయలుదేరి మంచిర్యాల బీజాపూర్ ఛత్తీస్గడ్ , భద్రాచలం కొవ్వూరు మీదుగా కాళేశ్వరం లో ఆదివారం రాత్రి బస చేసి సోమవారం త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మంథని మీదుగా ధర్మపురి వెళుతున్న వారికి మంథనిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వారిని సవినయంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అయోధ్య ,వారణాసి తదితర పీఠాధిపతులందరూ కూడా ఇక్కడికి రావటంతో వాళ్లందరికీ పండ్లు అందించారు. అనంతరం వారి ఆశీర్వచనం తీసుకున్నారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు .విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్, బోట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు ,కెక్కెర్ల అనిల్ ప్రచారక్ తూర్పాటి రాము, రాజమౌళి గౌడ్ కొమురవెల్లి హరీష్.గుండా శ్రీనివాస్.బొడ్డు వెంకటేష్ నూక శ్రీనివాస్ మాచిడి శ్రీధర్ , కజ్జం శ్యామ్.కొమురవెల్లి సత్యనారాయణ బొడ్డు సంపత్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాతృశక్తి ప్రముఖ్ రావికంటి రేణుక హిందూ సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు.



మంథని వార్త

# రెండవసారి సర్పంచ్‌గా విజయం సాధించిన అభ్యర్థులు

కోమన్ పెల్లి, చిత్రవేని గూడెం , రంగసాగర్ గ్రామ అభ్యర్థులు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని సర్పంచ్ ఎన్నికలు హోరాహోరిగా సాగగా గతంలో సర్పంచ్ అభ్యర్థులుగా పనిచేసి మళ్లీ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీపడిన వారిలో చాలామంది ఓడిపోగా ఒక ఇద్దరు మాత్రం రెండవ దాప కూడా మళ్లీ సర్పంచులుగా ఎన్నికయ్యారు. మండలంలోని కోమన్ పెల్లి, చిత్రవేని గూడెం, రంగసాగర్ గ్రామ సర్పంచ్లు రెండవసారి సర్పంచ్ గా గెలిచారు. కోమన్ పల్లి గ్రామంలో గతంలో శీపతి రమేష్ సర్పంచ్ గా పని చేశారు మళ్లీ ఈసారి ఎన్నికలలో అతని భార్య శ్రీపతి స్వాతి పోటీ పడగా 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కోమన్ పల్లి గ్రామంలో మొత్తం 257 ఓట్లు పోలుకాగా అందులో నుండి బద్ది రజిత 123, శ్రీపతి స్వాతి 131 ఓట్లు పొందారు. అదేవిధంగా చిత్రవేని గూడెం గ్రామంలో గతంలో సర్పంచ్ గా పనిచేసిన చిక్రం మారుతి మళ్లీ సర్పంచ్ గా గెలుపొందారు. చిత్రవేని గూడెంలో మొత్తం 376 ఓట్లు పోలుకాగా కోటనాక కిరణ్ 169 ఓట్లు, చిక్రం మారుతి 192 ఓట్లు పొందారు. చిక్రం మారుతి తన సమీప అభ్యర్థి పై 23 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రంగసాగర్ గ్రామంలో గతంలో బోడ సాగర్ భార్య సర్పంచ్ గా పని చేయగా ఈసారి గూడ సాగర్ సర్పంచుగా రంగసాగర్ గ్రామంలో మొత్తం 365 ఓట్లు పోలికాగ నాగవత్ గంగారెడ్డి 148 ఓట్లు, బోడసాగర్ 205 ఓట్లు బోడ సాగర్ తన సమీప అభ్యర్థి పై 57 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు గా గెలుపొందిన అభ్యర్థులు మాట్లాడుతూ గతంలో సర్పంచుగా గ్రామ అభివృద్ధి కోసం తమ చేసిన కృషి ఫలితమే మళ్లీ రెండవసారి కూడా సర్పంచులుగా ఎన్నిక కావడానికి దోహదపడినదని తెలిపారు. తమపై మంచి నమ్మకాన్ని ఉంచి రెండవసారి సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామ ప్రజలకు, తమ గెలుపుకు సహకరించిన ప్రజలకు యువతకు ధన్యవాదములు తెలిపారు.



# పాషం భాస్కర్ అకాల మృతి పట్ల మాజీ మంత్రి రాజేశం గౌడ్ సంతాపం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పాషం లక్ష్మీ ప్రపతి గౌడ్ పెద్ద కుమారుడు, మాజీ సర్పంచ్‌గా మండల అధ్యక్షుడిగా సేవలందించిన పాషం భాస్కర్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు తీరని లోటుగా మారింది.పాషం భాస్కర్ గ్రామస్థాయి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, స్థానిక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ సేవాభావంతో పనిచేసిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు జి. రాజేశం గౌడ్ , తన భార్య శ్యామలాదేవి తో కలిసి పాషం లక్ష్మీ ప్రపతి గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్ మృతిపట్ల గాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.



# ఎమ్మెల్యే కడియంను కలిసిన కన్నాయపల్లి గ్రామసర్పంచ్, వార్డుసభ్యులు

రఘునాథపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :

ఇటీవల గ్రామపంచాయితీ ఎన్నికల్లో కన్నాయపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన లోనే అంజమ్మ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జిల్లా యువజన నాయకులు లోనె శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామం అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం బిట్టుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, యూత్ ఉపాధ్యక్షుడు దర్గుల సతీష్, ప్రధాన కార్యదర్శి చెరుకుతోట భగత్, మాజీ ఉపసర్పంచ్ తెలుసు కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పోగుల సాగర్, తోట మల్లయ్య, పోగుల లక్ష్మయ్య, తుండ్ల సందీప్, వేముల సతీష్, తొట్ల శంకర్, సీనియర్ మేట్ తెలుసురి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కుడు మంగేళ గ్రామ సర్పంచ్ అభ్యర్థి

ఏడు సంవత్సరాల నిరీక్షణకు తెర

సర్పంచ్ గా గతంలో ఒక్క ఓటుతో ఓటమి

ఈసారి వరించిన విజయం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు హోరాహోరీ పోరును తలపించాయి. మండలంలోని మంగేల గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు చాలా ఉత్కంఠ గా సాగాయి. గతంలో సర్పంచుకు పోటీచేసిన అభ్యర్థులే మళ్లీ ఈసారి కూడా సర్పంచులుగా పోటీపడ్డారు. గతంలో సర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థి బనక సతీష్ తన సమీప అభ్యర్థిపై ఒక్క ఓటుతో ఓడిపోయారు. అయినా అధైర్య పడకుండా ఏడు సంవత్సరాల పాటు విజయం కోసం సర్పంచ్‌గా గెలవడం కోసం నిరీక్షి ంచారు. ఏది ఏమైనా గెలవాలనే పట్టుదలతో రెండవ దాప మళ్లీ సర్పంచ్ పదవిలో పోటీకి నిలబడ్డారు. చివరికి విజయం సాధించి ఏడు సంవత్సరాల నిరీక్షణకు తెరదించారు. ఏడు సంవత్సరాల తర్వాత సర్పంచ్ గా విజయం పొందడంతో అతని ఆనందానికి అవధులు లేవు. మంగల గ్రామంలో సర్పంచ్ పదవి కోసం ఇద్దరు అభ్యర్థులు గతంలో సర్పంచ్ గా పనిచేసిన చుంచు నరేందర్, బనక సతీష్ పోటీపడ్డారు. గ్రామంలో మొత్తం 954 ఓట్లు పోలుకాగా చుంచు నరేందర్ 439 , బనక సతీష్ 500 ఓట్లు పొందారు. ఈ పోటీలో బనక సతీష్ తన సమీప అభ్యర్థి పై 61 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సతీష్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాల తర్వాత విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందని గతంలోనూ విజయానికి చేరువగా వచ్చానని ఒక్క ఓటుతో ఓడిపోవడం జీవితంలో మర్చిపోలేదని, తిరిగి గెలుపొందాలని మళ్లీ పోటీలో నిలబడ్డానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు విజయానికి సహకరించినటువంటి ప్రజలకు యువతకు , ధన్యవాదములు తెలుపుతున్నట్లు తెలిపారు.

ధర్మపురి వార్త

# ఆశీర్వదించండి..గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తా

## జైన గ్రామ సర్పంచ్ అభ్యర్థి టేకుమట్ల విజయ ప్రభాకర్

**ధర్మపురి,ప్రభాతవార్త :**

రేపు జరగబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే జైన గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతానని ధర్మపురి మండలంలోని జైన గ్రామ సర్పంచ్ అభ్యర్థి టేకుమట్ల విజయ ప్రభాకర్ హామీ ఇచ్చారు.ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు ఇంటింటా ప్రచార నిర్వహిస్తూ అందరి కన్నా ఆమె ముందంజలో ఉన్నారు. మహిళలు, విద్యావంతులు,యువకుల సహకారంతో ప్రజలతో మమేకమై ఇంటింటా తిరుగుతున్నారు. లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ, ప్రచారంలో దూసుకెళ్తున్నారు.తను సర్పంచ్ గా గెలిసిన తర్వాత తన భర్త టేకుమట్ల ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామ పరిసర ప్రాంతాల్లోని గూడాలలో నివాసముంటున్న ప్రజలకు ఆయా ప్రాంతాల్లోనే రేషన్ బియ్యం పంపిణీ చేయిస్తానని, రైతుల సంక్షేమం కోసం ఊరిలోనే బీట్ నిర్మాణం ఏర్పాటు చేయిస్తానని, బస్టాండ్ ఆవరణలో పబ్లిక్ టాయిలెట్స్ , తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని, గోదావరి నదికి వెళ్లడానికి మెట్ల నిర్మాణం చేయిస్తామని, గ్రామంలోని ప్రతి నిరుపేద కుటుంబంలోని ఆడపిల్లకు పట్టు వస్త్రాలు, గ్రామలక్ష్మి కానుకగా రూ.5016 అందిస్తామని , గ్రామంలో పార్క్ తోపాటు ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో తమ వెంట ఉన్నారని పేర్కొంటూ, గెలుపుపై ఆమె ధీమా వ్యక్తం చేశారు.



# ఆదరించి గెలిపించండి ... గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

## దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండవేణి సత్తవ్వ గంగమల్లయ్య

**ధర్మపురి,ప్రభాతవార్త :**



రేపు జరగబోయే ఎన్నికల్లో తనను ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే దమ్మన్నపేట గ్రామాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతానని ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండవేణి సత్తవ్వ గంగమల్లయ్య గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు గ్రామంలో ఇంటింటికి వెళ్తూ, ప్రచారంలో ఆమె ముందంజలో ఉన్నారు. మహిళలు,విద్యావంతులు,యువకుల సహకారంతో ప్రజలతో మమేకమై ఇంటింటా తిరుగుతున్నారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ,ప్రచారంలో దూసుకెళ్తున్నారు.తను సర్పంచ్ గా గెలిసిన తర్వాత తన భర్త గంగమల్లయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, గోదావరి నదికి వెళ్లడానికి మెట్ల నిర్మాణానికి కృషి, గొల్లవాడకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వీరభద్ర స్వామి దేవాలయం నుండి ప్రభుత్వ పాఠశాల వరకు రెండు వైపులా డ్రైనేజీ, రోడ్డు నిర్మాణానికి కృషి,లిఫ్ట్ రిపేర్ చేయడం,రెండు పూటలా నల్లాలు నీరు సరఫరా, అర్హులైన వారికి పింఛన్లు ఇప్పించడం,ఎస్సీ కాలనీకి రెండు పూటలా నీళ్లు ఇవ్వడం,గ్రామంలో అన్ని వీధుల్లో డ్రైనేజీలు నిర్మాణానికి కృషి, కొత్త వాడలో నూతనంగా బోరు నిర్మాణం,గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మహిళలు,యువకులు అధిక సంఖ్యలో తమ వెంట ఉన్నారని పేర్కొంటూ, గెలుపుపై ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# గొల్లపల్లి మండల అభివృద్ధే లక్ష్యం



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.మండలంలోని చందోలి మరియు గొల్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన స్థానిక ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పాలన మరింత బలోపేతమైందని ప్రజల నిత్యావసరాలు, జీవన భద్రత దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని అన్నారు. గొల్లపల్లి మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.మండల సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి ఆవుల జమునసత్యం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



గొల్లపల్లి గ్రామ సర్పంచ్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపి స్తానని నాయకులాలుగా కాకుండా సేవకులాలుగా పని చేస్తానని గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి ఆవుల జమున సత్యం ఓటర్లను అభ్యర్థించారు. ప్రతిరోజు గడపగడపకు వెళుతూ యువ కులను , మహిళలను,గ్రామ ప్రజలను కలుస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరిస్తున్నారని గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.బహుజన బిడ్డగా గ్రామానికి సేవ చేయటానికి ముందుకు వచ్చానని ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తన భర్త ఆవుల సత్యం విస్తృతంగా సామాజిక సేవ చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ముందుంటారని అలాగే ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ గా గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో పాటు పలు కుల సంఘ భవనాల నిర్మాణాలకు నిధులు వచ్చేలా కృషి చేయటంతో పాటు యువతకోసం ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేశారని గ్రామంలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని దీర్ఘకాలంగా ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించి సర్పంచ్ గా ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

## గొల్లపల్లి 7వ వార్డు అభ్యర్థి ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



అవకాశం కల్పించి గొల్లపల్లి మండల కేంద్రంలోని 7 వ వార్డు సభ్యురాలుగా గెలిపిస్తే వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గొల్లపల్లి ఏడవ వార్డు అభ్యర్థి ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి అన్నారు.వార్డులో గల సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని అవకాశం ఇచ్చి 7 వ వార్డు లో గెలిపిస్తే వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్టూలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నారు. వార్డులో పారిశుద్ధం,నీటి,వీధి లైట్ల ఏర్పాటుకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అవకాశం ఉన్న చోట సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని స్టూలు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గ్రామపంచాయతీ మూడవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆవుల జమున సత్యం తన మద్దతు దారులతో కలిసి వాడవాడల పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఆవిడకు మద్దతుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచార నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆవుల జమున సత్యం ను గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల లో బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది తప్ప రెండేళ్లలో గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించలేదని ప్రజలు గమనించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# వాయిస్ రికార్డ్ ఎడిట్ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** తన వాయిస్ రికార్డ్ ను ఎడిట్ చేసి సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఎండి మజీద్ అన్నారు. మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ లో క్రీడా మైదానం కోసం మట్టి తరలింపును నిలిపి వేయాలని ప్రతి పక్ష పార్టీకి చెందిన వ్యక్తులు ఫిర్యాదు తోనే మట్టి తరలింపును నిలిపివేశారని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం జరుగుతున్నడటంతో తాహసిల్దార్ ఎండి మజీద్ సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో వివరణ ఇచ్చారు.సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని క్రీడా మైదానం చదును కోసం అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది వెళ్ళి మట్టి తరలింపును నిలిపివేయడం జరిగిందని మట్టి తరలింపు నిలిపివేతపై ఏ పార్టీ వ్యక్తులకు సంబంధం లేదని సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఆరోపణలు అవాస్తవమని తన వాయిస్ ను ఎడిట్ చేసి ప్రజలను,యువకులను తప్పుతోవ పట్టించే విధంగా సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎవరిది ధీమా వారిదే..

మూడవ దఫా ముగిసిన ప్రచారం

ప్రలోభాల వైపు వైపు అభ్యర్థుల మద్యం దావతులు డబ్బు పంపిణీ

గెలుపే లక్ష     ్యంగా వెయ్యి నుండి 5వేల డబ్బు పంపిణీలు

6 మండలాల్లో 175024 మంది ఓటర్లు

మూడవ దశలో 119 గ్రామపంచాయతీలు, 1088 వార్డులు

సర్పంచులు 6 వార్డు మెంబర్లు 228 ఏకగ్రీవం

పోటీలో 113 గ్రామ పంచాయతీలు 860 వార్డులు

పోటీలో 456 మంది సర్పంచులు 2364 మంది

వార్డు మెంబర్లు గెలపే లక్ష     ్యంగా అభ్యర్థుల వ్యూహాలు

ఓటర్ల మచ్చికకై విశ్వ ప్రయత్నాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మూడవ దఫా గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్,



వార్డు మెంబర్ల అభ్యర్థులు వారి వారి గెలుపే లక్ష్యంగా అనేక వ్యూహాలు పన్నుతూ ఓటర్లను మచ్చిక చేసుకుని గెలుపొందడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఓటర్లు మాకే ఓటు వేసి గెలిపిస్తారని ఎవరి ది మాలో వారు ఉన్నారు.అంతేకాకుండా సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులతో పాటు ఉపసర్పంచ్ కైవసం చేసుకోవడానికి గత పది రోజుల నుండి అభ్యర్థులు అనేక వ్యూహాలు పన్నుతూ ఓటర్లకు మద్యం పంపిణీతో పాటు దావతులు చివరి నాలుగు రోజుల నుండి ఓటుకు వెయ్యి నుండి 5000 వరకు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. కాగా జగిత్యాల జిల్లాలో 20 మండలాలు ఉండగా మొదటి దాపా 7 మండలాలు రెండవ దఫాలో 7 మండలాలకు ఎన్నికలు పూర్తయినాయి, మూడో దపా ఈనెల 17 బుధవారం న ధర్మపురి నియోజకవర్గం లోని ధర్మపురి ,బుగ్గారం, గొల్లపల్లి, వెల్కటూర్ ,ఎండ పెల్లి, పెగడపల్లి మండలాలలో పోలింగ్ జరగనుంది. కాగా ధర్మపురి మండలంలో 25 గ్రామపంచాయతీ లు ఉండగా 35389 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే బుగ్గారం మండలంలో 10 గ్రామ పంచాయతీలు ఉండగా 17347 మంది ఓటర్లు ఉన్నారు. ఎండపెల్లి మండలంలో 15 గ్రామపంచాయతీలు ఉండగా 24077 మంది ఓటర్లు ఉన్నారు వెల్కటూర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 22684 మంది ఓటర్లు ఉన్నారు. గొల్లపల్లి మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండాలా 39658 మంది ఓటర్లు ఉన్నారు. పెగడపల్లి మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా 35,869 మంది ఓటర్లు ఉన్నారు. కాగా మూడోదఫాలో నిర్వహించే ఎన్నికలలో119 గ్రామపంచాయతీలు ఉండగా 6 ఏకగ్రీవం అయినాయి. అందులో ధర్మపురి మండలంలోని బోదారి నక్కల చెరువు గూడెం సర్పంచ్, వార్డు మెంబర్లు ,ఉపసర్పంచి మొత్తం ఏకగ్రీవం అయినాయి. మిగతా 5




ధర్మపురి మండలంలోని దోనూరు, నరసింహులపల్లి, ఎండపల్లి మండలంలోని కొండాపూర్, పెగడపల్లి మండలంలోని రాజారాం పల్లి, రాములపల్లి గ్రామాలు సర్పంచులు ఏకగ్రీవం అయినాయి. కాల మిగతా 113 గ్రామాలలో 456 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు అలాగే 10 88 వార్డులకు 228 వార్డులు ఏకగ్రీవం కాగా 860 వార్డులలో ఎన్నికలు నిర్వహిస్తుండగా 2364 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు. కాదా సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి వారి గెలిపే ధ్యేయంగా గ్రామాలలో ప్రతి ఇల్లు పొద్దున మధ్యాహ్నం సాయంత్రం తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. వారితో యువకులను వెంటబెట్టుకొని ప్రతి ఇంటికి వెళుతూ అనేక వాగ్దానాలు చేయడంతో పాటు కుల సంఘాలకు భవనాలు నిర్మిస్తామని గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేస్తామంటూ బాండ్ పేపర్లు రాసిస్తూ ఉన్నారు అంతేకాకుండా మొదటి దప రెండోదాపాలో ఎన్నికల రిజల్ట్ చూసి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో ఓటు మొదలుకొని ఐదు ఓట్లు 8 10 ఓట్లు 2ఓ ఓట్ల లో అనేకమంది సర్పంచులు వార్డు సభ్యులు ఓడిపోవడంతో అలాంటి ఫలితాలు మాకు రావద్దని అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి మాకే ఓటు వేయాలని అభ్యర్థించడంతోపాటు ఇతర ప్రాంతాలలో ఉన్న ఓటర్లను డబ్బులు పంపించి చార్జీలతోపాటు వారికి వేతనం తో పాటు 1 వెయ్యి నుండి 5000 రూపాయలు ఇస్తామని ఒప్పందం చేసుకొని ముంబాయి హైదరాబాద్ బెంగళూరు తదితర ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న పలువురిని వారి వారి గ్రామాలకు రప్పించుకుంటున్నారు అంతేకాకుండా గ్రామాలలో గెలి పే లక్ష్యంగా అభ్యర్థుల దగ్గర డబ్బులు లేకపోయినప్పటికీ వ్యవసాయ భూములు ఇల్లు కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకోవడం తోపాటు రెండు నుండి పది పైసల మిత్తికి డబ్బులు తెచ్చుకొని ఎన్నికలలో ఖర్చు పెడుతున్నారు. ఒక్కొక్క ఓటరుకు వెయ్యి నుండి 2000 5000 వరకు ఇవ్వడమే కాకుండా మద్యం పంపిణీ చేయడం ప్రతిరోజు దావతులు నిర్వహిస్తున్నారు. ఒక అభ్యర్థి డబ్బులు పంచితే అతని కన్నా ఎక్కువ మరో అభ్యర్థి డబ్బులు పంచడం ఒక అభ్యర్థి మద్యం దావతులు ఇస్తే అంతకన్నా ఎక్కువ మరొక అభ్యర్థి ఓటర్లకు ఇవ్వడం పోటాపోటీతో వ్యూహాలు పన్నుతున్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల కొరకై ధర్మపురి నియోజకవర్గంలో వారి వారి గెలుపు కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రచారం చేయడంతో పాటు , బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం చేయడంతో గ్రామాలలో ఓటర్లు ఎవరికి ఓటు వేయాలోనని సందిగ్ధ పరిస్థితులలో ఉన్నారు. సర్పంచ్ హర్డు సభ్యుల అభ్యర్థులు తోపాటు ఉప సర్పంచ్ పదవికి పోటీ పడుతున్న వారు గత పది రోజుల నుండి రాత్రి వరకు తమదైన శైలిలో ఓటర్లను మచ్చగా చేసుకోవడానికి వారి వారి బంధువులతో మిత్రులతో చెప్పించుకోవడం వారికి అవసరం ఉన్న మద్యం దావతులు డబ్బులు అనేకంగా పంపిణీ చేయడం ఒక్కొక్క ఇంటికి మూడు నుండి ఆరుసార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థించడం తో ఓటర్లు ఎవరికి ఓటు వేస్తామని చెప్పలేక ఎవరి ఇంటికి వచ్చిన వారికే ఓటు వేస్తామని చెప్పడం తో అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు .ఓటర్లు ఓటు ఎవరికి వేసి గెలిపిస్తా రో వేసి చూడాల్సి ఉంది.

# మల్యాల ఉప సర్పంచ్ కుర్చీ కిస్సా

మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా

మల్యాల , ప్రభాతవార్త




మల్యాల మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడింది, దీంతో ఉప సర్పంచ్ కుర్చీ ఎవరికీ వరిస్తుందో సస్పెన్స్ గా మారింది, ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగినప్పటికీ సర్పంచ్, వార్డు స్థానాల సభ్యుల ఫలితాలు వెల్లడించినప్పటికీ ఉప సర్పంచ్ ఎన్నిక కు ఏకాభిప్రాయం కుదరకపోవడం తో పాటు రాత్రి కావడం వల్ల మరుసటి రోజు కి వాయిదా వేశారు, సర్పంచ్ ఎన్నికల ఫలితాలు రాత్రి 10 వరకు వెలుపడడంతో, 16 వార్డు సభ్యులు గల పంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నికకు కనీసం 9 మంది సభ్యుల మెజారిటీ అవసరం కాగా, మూడు పార్టీలకు మెజారిటీ సభ్యులు లేకపోవడం తో ఉప సర్పంచ్ ఎన్నిక రాత్రి వేళ వద్దని, మర్నాడు చేసుకుంటామని పేర్కొనడంతో ఎన్నికల అధికారులు సోమవారం ఉదయం 10:30 కి ఎన్నికల నిర్వహణకు నోటీసు ఇచ్చారు, ఈ మేరకు సోమవారం గ్రామపంచాయతీలో రిటర్నింగ్ అధికారి ఉప సర్పంచ్ ఎన్నికకు ఏర్పాటు చేసినప్పటికీ, వార్డు సభ్యులు ఎవరు హాజరు కాలేదు, దీంతో మధ్యాహ్నం 12:30 వరకు అధికారులు సభ్యులకు సమయమిచ్చి వారు హాజరుకానందున జిల్లా ఎన్నికల అథారిటీకి ఎన్నికకు సభ్యులు రానందున నిర్వహించలేదని పేర్కొంటూ సమాచారం అందించినట్లు మల్యాల ఈవో, శ్రీకాంత్ తెలిపారు, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ నిర్ణయం తమ చేతిలో లేదన్నారు, ఇదిలా ఉండగా , మెజారిటీ వార్డు సభ్యుల కోరం లేనందున , ఉప సర్పంచ్ అభ్యర్థి ఎన్నుకోవడంపై తర్జనభజనలు చేయడం వల్ల ఎన్నికల అధికారులు ఇచ్చిన సమయం కాస్త ముగిసింది, తిరిగి రాష్ట్ర ఎన్నికల అథారిటీ నిర్వహణపై తదుపరి ఆదేశాల కోసం వేచి చూడాల్సిందే,, ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడడం జగిత్యాల జిల్లాలో మల్యాల పంచాయతీ కావడం విశేషం.

## వీహబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

■జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

■వీహబ్ నూతన భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వీహబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీహబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతన వీహబ్ లో సిసి కేమేరాలు, ఏసీ లను త్వరగా ఫిక్స్ చేసి 3 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీహబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో పూర్తిగా విఫలమైంది

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో విఫలమైందని, పూర్తి స్థాయి సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలయ్యాయని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల ప్రచారములో భాగంగా సోమవారం నర్సింగాపూర్ లో జరిగిన ప్రచారములో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వ హయములో రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, రైతు రుణాల మాఫీ, పింఛన్ల పెంపు జరిగిందన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో మహిళలకు ఫించన్, తులం బంగారం, కంటి వెలుగు, కేసిఆర్ కిట్, పింఛన్ల పెంపును విస్మరించందన్నారు. రేపు జరుగబోయే ఎన్నికల్లో మీకు అందుబాటులో ఉండి మీ కోసం పని చేసే మా పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి జడల రమేష్ ను గెలిపిస్తే, నేను అండగా ఉండి గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## చెర్ల మురళి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీకి వెళ్లిన కేటీఆర్ అక్కడ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గుండెపోటుతో మరణించిన చెర్ల మురళీ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మురళి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చాడు.ఇ కార్యక్రమములో చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఎనుగు మనోహర్ రెడ్డి తో పాటు బి ఆర్ ఎస్ నాయకులు తధితరులు వున్నారు

